సంపుటము-I
నెం. 4

14 ఫిబ్రవరి, 1997,
శుక్రవారము,
(శక సం. 1918
మాఘం - 25)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయ సూచిక

| | | |
|---|---|---|
| | | పేజి నెం. |
| 1. | సభా కార్యక్రమం : ఏడుగురు నేరస్థుల కళ్ళకు పోలీసులు టైగర్ బామ్ పెట్టడం వల్ల కంటిచూపు పోవడంపై యిచ్చిన వాయిదా తీర్మానం అనుమతి గురించి. | 267 |
| 2. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. | 268 |
| 3. | 1997-98 సంవత్సరమునకు బడ్జెట్ సమర్పించబడినది. | 306 |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ
ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1997

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | | శ్రీ కర్రా సుబ్బారెడ్డి |
| | | శ్రీ డి.ఎన్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ బి.వి. శర్మ |
| | | శ్రీ ఎమ్.ఎచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనిబాయి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| | | శ్రీ ఆర్. అంజయ్య |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి. కాశిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | | శ్రీ వి. లక్ష్మీనారాయణ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పదవ సమావేశం : నాల్గవరోజు)

శుక్రవారము, 14 ఫిబ్రవరి, 1997

(సభ ఉదయం *9.00* గంటలకు సమావేశమైనది)

(ఉపసభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

## సభా కార్యక్రమము

### ఏడుగురు నేరస్తుల కళ్ళకు పోలీసులు టైగర్‌బామ్ పెట్టడంవల్ల కంటి చూపు పోవడంపై యిచ్చిన వాయిదా తీర్మానం గురించి.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి (నర్సపూర్):- మేము ఎడ్జరన్‌మెంటు మోషన్ ఇచ్చాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- డిస్‌ఎలౌ చేశాము.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- కొంతమంది నేరస్తులను నిర్బంధించి పోలీస్ స్టేషన్‌లో వారి కండ్లకు టైగర్‌బామ్ పెట్టారు. ఏడుగురికి కండ్లు పోయాయి. కాబట్టి మీరు దానిని కనీసం చదవండి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఏడుగురి కండ్లు పోయాయని ఎడ్జరన్‌మెంటు మోషన్ ఇచ్చారు. డిస్‌ఎలౌ చేశాము.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- పూర్తిగా, వివరాలతో చదువకూడదా అండీ. డిస్‌ఎలౌ చేశారు కదా ! చదివి వినిపించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- చెప్పాను కదా? ఇచ్చారని.....

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి) :- మేము దానిని ఎంతో ఇంపార్టెంటు అని ఇచ్చాం. అది డిస్‌ఎలౌ చేశారు. దాని పర్యవసానం ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- చదువుతాను. ఇటీవల అరెస్టు చేసిన ఏడుగురు నేరస్తులకు 'టైగర్ బామ్' వల్ల కంటిచూపు పోయింది. కాబట్టి 'టైగర్ బామ్' పెట్టిన పోలీసు అధికారులపై చర్య తీసుకోవడానికి ఎడ్జరన్‌మెంటు మోషన్‌ను శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి, శ్రీ డి. చినమల్లయ్య తదితరులు ఇచ్చారు. దానిని డిస్‌ఎలౌ చేయడం జరిగింది.

శ్రీ డి. వినమల్లయ్య :- పరిశీలన చేయండి? దానిపై విచారణ ఉందా లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- డిన్ఎలా చేశాము. క్వశ్చన్ అవర్......

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :- కనీసం 304 అయినా తీసుకొని ఎలా చేయండి?.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- పరిశీలిస్తాను...

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### డొంకరాయి జలవిద్యుత్ కేంద్రం పనివారలకు జీతాలు

21—

*3544- శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు (ఎల్లవరం) :- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) డొంకరాయి జలవిద్యుత్ కేంద్రంలోని రోజువారి కూలీ పనివారలకు గత సంవత్సరకాలంగా జీతాలు చెల్లించని విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు గల కారణాలేమి?;

ముఖ్యమంత్రి తరపున భారీ మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):- (అ) లేవండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, డొంకరాయి జలవిద్యుత్ కేంద్రంలో రోజువారీ కార్మికులకు గత సంవత్సరం నుంచి జీతాలు చెల్లించడం లేదు అంటే, లేదండి అంటున్నారు. వారు నిరాహారదీక్షా చేశారు. జీతాలు సరిగా చెల్లించలేదు. ఇప్పుడు ఏమో చెల్లిస్తున్న భావంతో చెప్పారు. కాని చెల్లించడం లేదనే మాట వాస్తవం. గౌరవనీయులైన మంత్రిగారికి అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చినట్లు వున్నది. భవిష్యత్తులో రోజువారి వర్కర్సుకు సరిగా చెల్లించడానికి సరైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- డొంకరాయి జలవిద్యుత్తు ప్రాజెక్టులో కోయల్ డామ్ పని చేయడానికి కాంట్రాక్టులను పిలవడం జరిగింది. కాంట్రాక్టరు దగ్గర పనిచేసే నిమిత్తం వారు ఏర్పాటు చేసుకున్న వర్కర్సుకు ప్రభుత్వానికి సంబంధము లేదు. ప్రభుత్వపరంగా, ఎలక్ట్రిసిటి బోర్డు కాంట్రాక్టు పని అయిపోయిన తరువాత కాంట్రాక్టు బిల్లులు చెల్లించడం జరుగుతుంది. కాంట్రాక్టర్లకు సంబంధించిన రోజువారీ కూలీలకు, ప్రభుత్వానికి సంబంధం లేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్) :- సార్, డొంకరాయి జలవిద్యుత్ కేంద్రంలో ఎంతమంది పెర్మనెంటు కార్మికులు పని చేస్తున్నారు? తరువాత, కాంట్రాక్టరు దగ్గర డేలీవేజెస్‌పై పని చేస్తున్నా ఇది ఎలక్ట్రిసిటీ బోర్డుకు మరియు గవర్నమెంటుకు సంబంధము వున్న సమస్య. అటువంటప్పుడు ఆ కాంట్రాక్టరు ప్రైవేటు వారా? లేక వారు ఎవరు అయినా అక్కడి కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని చెపుతున్నారు. కాంట్రాక్టరు పని చేయించుకుని కార్మికులకు బిల్లు చెల్లించకుండా బిల్లు తీసుకుని వెళ్లిపోతే ప్రభుత్వపరంగా చర్య తీసుకోవాలి. అటువంటప్పుడు ఏమైనా కంప్లయింటు మీకు వచ్చిందా? ఎంతమంది కాంట్రాక్టరు దగ్గర పని చేస్తున్నారు? ఆ కాంట్రాక్టరు ఎవరు? ఎన్ని రోజులు చేశారు. ఏదైనా రికార్డు గవర్నమెంటు దగ్గర వున్నదా లేదా తెలియచేయండి?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, అవసరాన్నిబట్టి పనులు చేయడానికి 40-50 మంది వర్కర్సును కాంట్రాక్టరు పెట్టుకుంటాడు. అయినా యీ విషయం ప్రభుత్వ దృష్టికి రాగానే పేమెంటు విషయంలో అక్కడ వున్న ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంటు ఇంజనీరుగారి కౌంటర్ సైన్‌తో జీతాలు ఇప్పించాలని ప్రభుత్వపరంగా ఆదేశాలు ఇచ్చాము. ఆ ప్రకారంగా జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- వర్కర్సు ఎంత మంది పని చేస్తున్నారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అవసరాన్నిబట్టి ఏర్పాటు చేసుకుంటారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- మాకు సరైన సమాధానం రాలేదు. ఆ కాంట్రాక్టరు ఎవరు ? ఆ కాంట్రాక్టరు దగ్గర ఎంతమంది పని చేస్తున్నారు మీ ఇంజనీరుగారు కాంట్రాక్టు వర్కర్సుకు పే చేస్తే కౌంటరుసైన్ చేస్తారు అని అన్నారు. ఎన్ని రోజుల నుంచి పని చేస్తున్నారో రికార్డు వుండాలి కదా? గవర్నమెంటు డిపార్టుమెంటులో వివరాలు లేకుంటే ప్రైవేటువారి దగ్గర ఎలా వుంటాయి? చెప్పమనండి సార్, రిజిస్టరు మెయిన్‌టెయిన్ చేశారా లేదా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అది కంటిన్యుయస్ పని కాదు. ప్రభుత్వానికి బోర్డుకు ఎప్పుడు అవసరం అయితే అప్పుడు కాంట్రాక్టు ఇస్తుంది. నెలా, రెండు నెలలు పని చేస్తారు. దానికి బిల్లు బోర్డు చెల్లిస్తుంది. పూర్తిగా చెల్లించే అనవాయితీ వున్నది. మిస్‌యూజ్ జరుగుతుందని జీతాలు ఇచ్చేటప్పుడు ఎలక్ట్రిసిటి బోర్డు వారి ఇంజనీరు చేత కౌంటర్ సైన్‌తో జీతాలు చెల్లించేటట్లుగా సవరించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- మిస్‌యూజ్ జరుగుతుందని మంత్రిగారు ఒప్పుకున్నారు. దాని గురించి అడుగుచున్నాను. ఎంత మంది కాంట్రాక్టు లేబరు

రాష్ట్రంలో పని చేస్తున్నారు? లక్షలాది మంది అన్ఆర్గనైజ్డ్‌గా పనిచేస్తున్నారు. వారికి జీతాలు సరిగా పేచేయడంలేదు. రూ. 5; రూ. 10 మాత్రమే ఇస్తున్నారు. కొంతమందికి రెండు నెలలకు ఒకసారి యిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత కార్మికులకు అన్యాయం జరుగుతూవుంది. క్వశ్చన్ వేసిన తరువాత మంత్రిగారు ఎందుకు డీటేల్స్ తెప్పించుకోలేదు. క్వశ్చన్ వేసి ఒక నెల అయినా కూడా వారి దగ్గర రికార్డు లేదు. ఎందుకు లేదు రికార్డు?

శ్రీ తుమ్మలనాగేశ్వరరావు : 1991-92, 1992-93, 1994-95 ఇయర్ వైజ్‌గా డీటేల్స్ ఉన్నాయి. గౌరవసభ్యులకు అందచేయడానికి సిద్ధంగా ఉన్నాయి. 1993-94; 1995-96 సంబంధించి ప్రభుత్వం దృష్టికి రాగానే, 1995-96లో చర్యలు తీసుకున్నాము. ప్రభుత్వం దగ్గర బిల్లులు పెండింగులో లేవు. కాంట్రాక్టరు పే చేయవచ్చు. కాంట్రాక్టరు వర్కర్సుకు పే చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- దానికి సంబంధించిన పేపర్సు అన్నీ పంపించండి? ఈ రోజే పంపించండి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- పంపిస్తామన్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- 1994లో పే చేయలేదు, పే చేయమని చెప్పండి?

శ్రీ తుమ్మల నాగేశ్వరారవు :- రూ. 1,80,000 లకు సంబంధించిన బిల్లులు ప్రభుత్వం చెల్లించింది. అవసరం అయితే వివరాలతో సహా గౌరవ సభ్యులకు అందజేస్తామని మనవిచేస్తున్నాను.

## ఇందుర్తి నియోజకవర్గంలో ప్రత్యేక ఆర్.ఆర్. కార్యక్రమాలు

22—
9.10 ఉ. *3061- శ్రీ డి. చినమల్లయ్య:- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రత్యేక ఆర్.ఆర్. కార్యక్రమం క్రింద ప్రతి నియోజకవర్గానికి 30 లక్షల రూపాయల మొత్తాన్ని కేటాయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) కరీంనగర్‌జిల్లా, ఇందుర్తి నియోజకవర్గానికి 30 లక్షల విలువగల ప్రతిపాదనలు పంపినప్పటికి ఇంతవరకూ ఆమోదము తెల్పని విషయం కూడా వాస్తవమేనా; అయినచో, అందుకు కారణాలేమి;

(ఇ) కరీంనగర్‌జిల్లా, ఇందుర్తి నియోజకవర్గంలో జవహర్ రోజ్‌గార్ యోజన క్రింద దెబ్బతిన్న రోడ్ల అభివృద్ధికై మంజూరు చేసిన 20 లక్షల రూపాయల

నుండి 16 లక్షల రూపాయలను సుందరగిరి - దుద్దెనపల్లి రోడ్డు అభివృద్ధికి మంజూరు చేసిన విషయం వాస్తవమేనా;

(ఈ) సదరు రోడ్డు పనులను ప్రారంభించిన తరువాత మంజూరు చేసిన మొత్తాన్ని నిలిపివేసిన విషయం కూడా వాస్తవమేనా; అయినచో, అందుకు కారణాలేమి?

*పంచాయతీ రాజ్ మరియు రూరల్ డెవలప్‌మెంట్ శాఖమంత్రి (డా. కోడెల శివప్రసాదరావు) :-* (అ) లేదండి.

(ఆ) లేదండి.

(ఇ) అవునండి.

(ఈ) లేదండి. 1995 వ సంవత్సరం మార్చి నెలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పని ప్రారంభం కాలేదు.

*శ్రీ డి. చినమల్లయ్య :-* అధ్యక్షా, శాసన సభ్యుల ఆవేదన అరణ్య రోదన కాకూడదు. జవాబు రాబట్టడానికి ప్రశ్న వేస్తాము. కాని జవాబులో అవాస్తవాలు చెబితే ఎలా? ప్రభుత్వయంత్రాగం ఏమి చేస్తున్నదని బాధ పడవలసి వస్తుంది. నేను ఏమీ క్రిటిసిజం వేయడం లేదు. దీని పైన క్షుణ్ణంగా ఆలోచన చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాను. ప్రతి నియోజకవర్గానికి స్పెషల్ ఆర్.ఆర్.ఎం. ప్రోగ్రామ్ క్రింద రూ. 40 లక్షలు ప్రపోజల్స్ పంపామని ఇక్కడ నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఉత్తర్వుల ప్రకారం మేము పంపాము. పంపించిన తరువాత ప్రతి నియోజకవర్గానికి రూ. 30 లక్షల చొప్పన 240 నియోజకవర్గాలకు ఇచ్చినట్లుగా తెలిసింది. నా నియోజకవర్గానికి మాత్రం రూ. 30 లక్షలు రాలేదు. మా ఏరియా మంచి ఏరియా కాదు, రోడ్లు అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి. ప్రజలు మమ్ములను వెంటాడుతున్నారని నేను, పెద్దిరెడ్డిగారు ఆనాడు వున్న మంత్రిగారి దగ్గరికి వెళ్ళి పరిస్థితి వివరించాము. ప్రతి నియోజక వర్గానికి అలా ఇవ్వాలని లేదు. మా ఇష్టం వుంటే ఇస్తాము, లేకపోతే లేదు, మరోసారి చూద్దామని మంత్రిగారు చెప్పారు. పరిస్థితులు మంచిగా లేవని చెప్పి ఒక శాసన సభ్యుడిని తీసుకొని వెళ్ళిన తరువాత ఇలా అనడం అనేది ఎంతవరకు సమంజసం? ఒక నియోజకవర్గానికి రూ. 30 లక్షలు అనే కాదు, ఇంకొక నియోజకవర్గానికి రూ. 60 లక్షలు కూడా ఇచ్చారు. ఇలా తరతమ భేదాలు వున్నవని శాసన సభ్యుడిగా ప్రశ్న వేస్తే 'నో' అని జవాబు వస్తే ఏమి కావాలి? దీనిని శాసన సభ్యులు, బయట ప్రజలు ఆలోచించాలి. నేను వాస్తవ విషయం చెబుతున్నాను. జవహర్ రోజ్‌గారు యోజన ప్రోగ్రామ్ క్రింద 20 శాతం ఆనాడు చెడిపోయిన సుందరగిరి-దుదెనపల్లి రోడ్లను బాగు చేయడం కోసం రూ. 16 లక్షలు

కలెక్టరుగారు మంజూరు చేశారు. పని ప్రారంభించారు. అంతలోనే జిల్లా పరిషత్ ఎన్నికలు అయిపోయాయి. జిల్లా పరిషత్ మెంబర్లు మంజూరు ఇచ్చిన తరువాత నాట్ స్టార్టెడ్ అని దీనిని కొట్టి వేస్తే నేను దానిపైన పిటీషన్ పెట్టాను. చర్చలు జరిగిన తరువాత కూడా ప్రశ్న వేస్తే 'నో' అని జవాబు వస్తే ఫలితం ఏమి వున్నది? అందుచేత ఇప్పటికి అయినా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం సమాన ప్రాతిపదికపైన జవహర్ రోజ్‌గార్ నిధులు కేటాయించినవి తిరిగి యధావిధిగా ఇస్తారా? నా నియోజకవర్గానికి కూడా రూ. 30 లక్షలు కేటాయించి రోడ్డు బాగోగుల కొరకు తోడ్పడతారా?

*డా. కోడెల శివప్రసాదరావు :-* అధ్యక్షా, స్పెషల్ ఆర్.ఆర్.ఎం. ప్రోగ్రాం క్రింద ప్రతి నియోజకవర్గానికి రూ. 30 లక్షల వంతున పనులు ఇప్పించబడిన మాట అవాస్తవం అని గౌరవ సభ్యులు మనవిచేస్తున్నారు. అంతేగాకుండా వెనుకబడిన వాటిని లేకపోతే జిల్లా పరిషత్ స్థాయిలో మంజూరుగాకుండా మిగిలిపోయిన పనులు లేకపోతే ప్రజా ప్రతినిధులు చెప్పిన వాటికి మాత్రం మంజూరు చేశారు. కాని నియోజకవర్గానికి ఇన్ని డబ్బులు అని మంజూరు చేయలేదు. గౌరవ సభ్యుడు చెప్పిన సుందరగిరి - దుదెనపల్లి రోడ్డు స్పెషల్ ఆర్.ఆర్.ఎం. క్రింద మంజూరు అయిన పని కాదు. 1994వ సంవత్సరంలో అడిషనల్ జెఆర్‌వై నిధుల క్రింద అప్పుడు డ్రాట్ కండిషన్స్ వుండడం వలన ఒక స్పెషల్ సెక్రటరీ ఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చి పరిస్థితి చూసి అడిషనల్ జెఆర్‌వై క్రింద తీసుకోమని చెప్పడం జరిగింది. దానిలో సుందరగిరి - దుదెనపల్లి రోడ్డు వస్తుంది. డిసెంబర్ లోపల పని పూర్తి చేసుకొనేటట్లు అయితే అడిషనల్ జెఆర్‌వై క్రింద డబ్బులు ఇవ్వడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. అంతలోనే అక్టోబర్ నెలలో ఎన్నికల ఎనౌన్స్‌మెంట్ రావడం జరిగింది. అందుచేత ఏ పనులు కూడా జరగడానికి వీలు లేదని మరల ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడం వలన పనులన్నీ ఆగిపోయాయి. ఈ పని కూడా ఆగిపోయిన దానిలో వున్నది. డిసెంబర్ నెల దాటిపోయిన తరువాత కూడా పనులు జరగలేదు కాబట్టి అడిషనల్ జెఆర్‌వై క్రింద ఇస్తామన్న డబ్బులు కేంద్ర ప్రభుత్వం లేవని చెప్పడం జరిగింది. జనవరి నెలలో స్టేట్ రెవ్యూ కమిటీలో పనులు మొదలు పెట్టలేదు కాబట్టి స్టేట్ ఫండ్ క్రింద ఖర్చు పెట్టడానికి అవకాశం లేదు కాబట్టి ఆ పనులన్నీ ఆపివేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మార్చి నెలలో ఆర్డర్ ఇవ్వడం జరిగింది. అదే విధంగా గౌరవసభ్యులకు తెలియజేసేది ఏమనగా ఏదయినా సరే వివక్షత లేకుండా గౌరవ ప్రజా ప్రతినిధులు ఇచ్చే పనులను వాటి అవసరాలను బట్టి మంజూరు చేస్తాము. అదే విధంగా ఈ రాష్ట్రంలో స్పెషల్ ఆర్ఆర్ఏం ప్రోగ్రాం క్రింద కరీంనగర్‌లో

57 పనులు ఇవ్వడం జరిగింది. అందులో ఇందుర్తి నియోజకవర్గానికి రూ. 10.75 లక్షల విలువైన మూడు రోడ్లు కూడా మంజూరు చేయడం జరిగింది.

**శ్రీ జి. మల్లేష్ (అసీఫాబాద్)** :- స్పెషల్ ఆర్.ఆర్.ఎం. ప్రోగ్రాంకు సంబంధించి గ్రాంట్స్ యివ్వడంలో రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖామాత్యులు, గట్టిగా ఎవరు రిప్రజెంట్ చేస్తారో, లేదా ప్రభుత్వాన్ని ప్రతిపాదించే ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు కుమ్మక్కైన పనులకే ఇవ్వడం జరుగుతున్నదనేది వాస్తవం. శాసన సభ్యుల ద్వారా వచ్చిన ప్రతిపాదనలు పట్టించుకోకుండా కేవలం ఇష్టం వచ్చినట్లు చేయడం వలన ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఈ విషయంలో అందరిని సమానంగా చూసే బాధ్యతను ముఖ్యమంత్రిగారు వహించాలి. పేరుకు ఇందుర్తి గానీ, ఇది రాష్ట్రం అంతటా పక్షపాత వైఖరి వున్నది. మిత్రపక్షాలు వుండే చోట కూడా పక్షపాత ధోరణి వున్నది. ఇది సముచితం కాదు.

(అంతరాయం)

9.20 ఉ. **శ్రీ బద్దం బాల్ రెడ్డి** :- మిత్రపక్షాలకే కాదు సర్ అన్ని నియోజకవర్గాలకు ఇవ్వాలి.

**డా. కోడెల శివప్రసాదరావు** :- అధ్యక్షా, స్పెషల్ ఆర్.ఆర్.ఎం. ప్రోగ్రాం క్రింద డిస్ట్రిక్ట్ లెవల్‌లో పనులు మంజూరు అనేది కాక అవసరమైన పనులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకవస్తే మంజూరు చేయడం జరిగింది. తప్పితే వేరు కాదు. సభ్యుల ఊహాజనితమైన ప్రశ్నలకు సమాధానం చెప్పడం కష్టం. జిల్లా స్థాయిలో మంజూరు కాని పనులు గౌరవ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తెచ్చిన వాటిని తప్పకుండా చేయడం జరుగుతుంది. మిత్రపక్షాలని గాకుండా ప్రతిపక్షాలు ఎవ్వరు చేసినా కూడా అందులో అవసరాన్ని బట్టి ఇవ్వడం జరుగుతుంది. ఎందుకంటే ఏ నియోజకవర్గం ఎవరికి స్వంతం కాదు. అవసర ప్రాతిపదికను బట్టి ఇస్తున్నాము.

**శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి)** :- ఇందులో చాలా పక్షపాతం జరిగింది.

**శ్రీ గాదె వెంకటరెడ్డి (పరూచరు)** :- అధ్యక్షా, రాష్ట్రంలో స్పెషల్ ఆర్.ఆర్.ఎం. ప్రోగ్రాం క్రింద పనులు శాంక్షన్ చేయడం, జిల్లా పరిషత్తులకు పంపించడం, జిల్లా పరిషత్‌లో శాంక్షన్ కావడం అనేది అనవాయితి. కానీ ఒక సర్క్యులర్ ఇష్యూ చేశారు. ప్రతి నియోజకవర్గంలో సంబంధిత శాసన సభ్యుడిని అడిగి రూ. 30 లక్షల విలువ చేసే పనులు సెలెక్ట్ చేయమని సర్క్యులర్ పంపించారు. శాసన సభ్యులందరు లిస్ట్ ఇచ్చారు. కానీ మేము ఇచ్చిన వర్క్స్ లిస్ట్‌లో కనబడడం లేదు. తక్కిన అధికారులు, శాసన సభ్యులు ఇచ్చిన వర్క్స్ లిస్ట్‌లో కనబడుతున్నాయి. అలాగే రోడ్లు శాంక్షన్ దానిలో

నాబార్డ్ ద్వారా వచ్చిన రోడ్స్ మేము ఏదయితే రిప్రజంట్ చేసినామో దానికి సంబంధము లేకుండా పైన రాజకీయంగా ఆలోచించి నిర్ణయాలు చేయడం మంచిది కాదు. శాసన సభ్యులందరి సహకారం కావాలని ముఖ్యమంత్రిగారు చెబుతూనే కాంగ్రెస్ శాసన సభ్యులు కానీ, ప్రతిపక్ష సభ్యులు కానీ, మిత్ర పక్షాలను కానీ సంప్రదించకుండా ఈ విధంగా చేయడం న్యాయం కాదు. ధర్మం కాదు. ఈ రోడ్లు శాంక్షన్ చేయడంలో నాబార్డ్ కానీ, ఆర్.ఆర్.ఎం.కానీ, ఎంప్లాయ్‌మెంట్ ఎస్యూరెన్స్ స్కీము కానీ, లేకపోతే జవహర్ రోజ్‌గార్ యోజన క్రింద కానీ ఒక పాలసీ ప్రోగ్రాంగా డిసైడ్ చేయకపోతే చాలా కన్‌ఫ్యూజన్ స్టేజ్‌లో వుంటుంది. న్యాయం జరగలేదనే మాట తమ దృష్టికి తెస్తున్నాను. ఈ విషయంలో ప్రభుత్వ విధానం ఏమిటి?

*డా. కోడెల శివప్రసాదరావు* :- అధ్యక్షా, గౌరవ సభ్యులకు నేను ఇంతకు ముందే చెప్పాను. ఏ ఒక్క నియోజకవర్గం ఏ ఒక్క పార్టీకి స్వంతం కాదని చెప్పాను. అక్కడ అవసరాలను బట్టి ప్రజా ప్రతినిధులు ఇచ్చిన ప్రపోజల్స్‌లో ఎలకేషన్‌కు అవకాశం వున్న మేరకు ఇచ్చామని మనవిచేస్తున్నాను. అదే విధంగా నాబార్డ్ కూడా అంతే. అధికారుల ద్వారా వచ్చిన ప్రతిపాదనలను దృష్టిలో పెట్టుకొని మంజూరు చేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా జిల్లా స్థాయిలో కొన్ని పనులు శాసన సభ్యులు చెప్పినవి జరగనప్పుడు, లేకపోతే ఇంకో చోట జరగనప్పుడు, పార్లమెంట్ సభ్యులు చెప్పినవి జరగనప్పుడు, ఆ విధంగా వచ్చిన వాటిని తీసుకొని చేయడం జరుగుతుంది.

(అంతరాయం)

ఎక్కువ భాగం గౌరవ శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ఇచ్చిన ప్రతిపాదనలను దృష్టిలో పెట్టుకొని మంజూరు చేయడం జరిగింది. ఏ మాత్రం పక్షపాతం వుండదని మనవిచేస్తున్నాను.

*శ్రీ గాదె వెంకటరెడ్డి* :- ఈ విషయంలో ప్రభుత్వం స్పందించాలి.

*శ్రీ వై. కిష్టారెడ్డి* :- ముఖ్యమంత్రి గారు స్పందించాలి.

*శ్రీ ఎం. అంజనేయులు (పెందుర్తి)* :- పక్షపాతం జరిగింది.

*మిస్టర్ డెప్యూటీ స్పీకర్* :- దయచేసి కూర్చోండి.

*శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు* :- అధ్యక్షా, ఏదయితే మంత్రిగారు చెప్పారో ఆ విషయంలో చాలా మంది నా దగ్గరకు కూడా వస్తున్నారు. నేను రూ. 30 లక్షలు అని ఎక్కడా పెట్టలేదు. వీలైనంతవరకు అన్ని నియోజకవర్గాలలో పనులు జరగడానికి ప్రయత్నం చేశాము. ఫండ్స్ ఎక్కువుగా లేవు. కాబట్టి కొంత మందికి వచ్చి వుండవచ్చు. కొంత మందికి తక్కువ రావచ్చు. కొంత

మందికి ఎక్కువ రావచ్చు. కాని తెలుగుదేశం పార్టీ ఎం.ఎల్.ఏ.లు అందరికి సమానంగా రూ. 30 లక్షలు ఎక్కడా రాలేదు. అదే మాదిరిగా మిత్రపక్షాలు అని అన్నారు. నా దగ్గర కూడా లిస్ట్ వున్నదని చెప్పాను. ప్రతిపక్ష పార్టీలు నా దగ్గరకు వచ్చినప్పుడు, నేను చాలా మందికి సి.ఎం. రిలీఫ్ ఫండ్ నుంచి ఇచ్చిన సందర్భాలు వున్నాయి. పెద్ద డిస్క్రిమినేషన్ లేదు. కానీ వారి ఆవేదనను నేను అర్థం చేసుకొన్నాను. ఎం.ఎల్.ఏ.లకు ఇంకా ఎక్కువగా కావాలని ప్రతి ఒక్కరికి కోరిక వున్నది. వీలైనంతవరకు ఏ విధంగా అకామిడేట్ చేయవలయునో అలా చేయడానికి ప్రయత్నం చేస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- క్వశ్చన్ నెం. 2914 మినిస్టర్ ఫర్ పంచాయతీ రాజ్.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- అధ్యక్షా......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఆ సబ్జక్ట్ అయిపోయింది.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి ఒక్క నిమిషం సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- కూర్చోండి.

శ్రీ .గాదె వెంకటరెడ్డి :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు క్లారిఫై చేయాలి. మాకు న్యాయం జరగడం లేదు.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూల్) :- ఒక పాలసీ అనేది వుండాలి.

శ్రీ ఎం. ఆంజనేయులు :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కూడా చెబుతున్నారు. పంచాయతీ రాజ్ శాఖామాత్యులు కూడా చెబుతున్నారు. డిస్క్రిమినేషన్ లేదని చెబుతున్నారు. నాకు తెలిసినంతవరకు.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :-డిస్క్రిషన్ లేదని చెప్పలేదు. తప్పకుండా డిస్క్రిషన్ వున్నది. వర్క్స్ సెలక్షన్ పైన, నెసిసిటి పైన, బ్యాక్ వర్డ్ ఏరియా పైన, అక్కడున్న రిప్రజెంటేషన్స్ పైన డిస్క్రిషన్ వున్నది. దాని ప్రకారమే చేశామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. ఆంజనేయులు :- వెనుకబడినతనం కానీ, రిక్వైర్ మెంట్ కానీ ఈ బేసిస్ మీదనే డిస్క్రిషన్ వుంటే అభ్యంతరం లేదు. కానీ 290 కి పైన వున్న నియోజకవర్గాలలో 240 నియోజకవర్గాల గురించి అయినా ఖచ్చితంగా చెప్పండి. జిల్లాల విషయాలు చెబుతున్నారు. నియోజకవర్గాలకే కేటాయించ బడిన ఈ స్పెషల్ ఆర్.ఆర్.ఎం. దానిలో 240 నియోజకవర్గాలు అంటే అర్బన్

నియోజకవర్గాలను మినహాయించి మిగతా రూరల్ నియోజకవర్గాలకు ఇవ్వబడ్డాయని చెప్పే వాటిలో కూడా తప్పనిసరిగా పొలిటికల్ డిస్క్రిమినేషన్ వున్నది.
9.30 ఉ. వాటిలో కూడా తప్పకుండా పొలిటికల్ డిస్క్రిమినేషన్ ఉంది. విశాఖ పట్నం జిల్లాకు సంబంధించినంత వరకు నానియోజకవర్గంలో చింతపల్లి నియోజకవర్గం చోడవరం నియోజకవర్గం ఈ మూడు నియోజకవర్గాలు మినహాయింపబడ్డాయి. వెనుకబడినతనం, రూరల్ ఏరియాస్ అంటే నాకు అభ్యంతరం లేదు. ఇదే పద్ధతిలో రాష్ట్రం అంతా కూడా చెప్పబడింది. మా జిల్లాలో 50, 60 నియోజకవర్గాలలో, పొలిటికల్‌గా మిత్రపక్షాలు అనే 34 నియోజక వర్గాలలో నాకు తెలిసి 6, 7 నియోజక వర్గాలకు మాత్రమే ఇవ్వబడినాయి. మిగతా నియోజకవర్గాలు తొలగించబడినాయి. చూడండి. ఇది పొలిటికల్ డిస్క్రిమినేషన్. బాధ్యులే చెప్పారు. మా ఇష్టం, డిస్క్రిషన్ ఉంది కాబట్టి ఇది చేపడతాము అని బాధ్యులే చెప్పారు. అన్ జస్టిఫైడా. జస్టిఫైడా అని కాకుండా, ఏ కారణం లేకుండా, 'మా ఇష్టం' అనే పద్ధతిలో నడుస్తోంది. ఇది మాత్రం న్యాయం కాదు. దీనిని ముఖ్యమంత్రిగారు సమర్థిస్తే మాకు రక్షణ ఏమిటో తెలియదు.

*డా. కోడెల శివప్రసాదరావు* :- డిస్క్రిమినేషన్ అనేది వ్యక్తులను బట్టి కాదు. డెవలప్‌మెంట్‌ని బట్టి. 22 జిల్లాలలో ఏ జిల్లాలో ఏ ఏ నియోజక వర్గాలకు ఇచ్చారనేది స్పష్టంగా ఉంది. సభ్యులు కావాలంటే వివరాలు ఇస్తాను. మిత్రపక్షంకాని, కాంగ్రెస్ కానీ ఏ పక్షమైనా కానీ ఎలిజిబుల్ వర్క్స్ ఉంటే తప్పకుండా బ్యాక్‌వర్డ్‌నెస్‌కి బట్టి ఇస్తాము.

(ఇంటరప్షన్స్)

*శ్రీ పి. జనార్థన్‌రెడ్డి* :- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

*శ్రీ గాదె వెంకటరెడ్డి* :- అవకాశం ఇవ్వండి.

*శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి* :-మాకు ఇవ్వండి. మా సభ్యుడు ప్రశ్న వేశారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఆల్‌రెడీ ఇచ్చాను. క్లియర్ ఆన్సర్ వచ్చింది. నెక్స్ట్ క్వశ్చన్.

(ఇంటరప్షన్స్)

*శ్రీ టి.ఎస్.ఎల్. నాయకర్ (సంపర)* :- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

*శ్రీ వై. కిష్టారెడ్డి* :- అధ్యక్షా, .....

*శ్రీ పి. జనార్థన్‌రెడ్డి* :- అవకాశం ఇవ్వండి సర్.. ఇస్తానని ఇట్లా చేస్తున్నారేమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఆల్‌రెడీ ఆన్సర్ ఇచ్చారు. కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- మీరు తరువాత అవకాశం ఇస్తాను, కూర్చోమంటే కూర్చున్నాను. ఇవ్వకపోతే ఎట్లా? ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఎన్ని సార్లు ఇస్తారు అవకాశం? నాకు అర్థం కావడం లేదు.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి (తాడిపత్రి) :- నాకు ఇవ్వండి అధ్యక్షా.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఆల్ రెడీ మీకు ఇచ్చాను. రికార్డ్ చూడండి. ఈ ప్రశ్న మీద ఇస్తాను. కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- లేదు. ఎట్లా కూర్చుంటారు? ఇవ్వండి మాకు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- మీకు అర్థం కాదు. మాకు అవకాశం ఇవ్వండి. తరువాత ఎట్లా ఇస్తారు? ఆ క్వశ్చన్ అయిపోయిందిగా.

శ్రీ గాదె వెంకట రెడ్డి :- అధ్యక్షా, అవకాశం ఇవ్వండి. వారు మిస్‌లీడ్ చేస్తున్నారు అని చెప్పిన తరువాత కూడా క్వశ్చన్ ఎలవ్ చెయ్యకపోతే ఎట్లా? ఇదేం న్యాయం ? డిస్క్రిమినేషన్ ఉంది. సి.ఎం.రిలీఫ్ ఫండ్ నుంచి ఇచ్చామంటే, కాన్సర్‌కో, గుండెజబ్బుకో పేషెంట్స్‌కి ఇవ్వాలి. డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌కి ఏముంది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- వెంకటరెడ్డిగారికి, జనార్ధన్ రెడ్డిగారికి ఇచ్చాను. కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- నాకు ఇవ్వలేదు, రికార్డ్ చూడండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇచ్చాను. ప్లీజ్ కూర్చోండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి నుంచి రావలసిన సమాధానం అది కాదు. వారు కూడా ఇట్లా చెబితే ప్రజాస్వామ్యం అనేది ఎక్కడుంది?

(ఇంటర్రప్షన్స్)

ఇది మంచి పద్ధతి కాదు, డిస్క్రిమినేషన్ చూపుతున్నారు.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- ఏమిటిది తమాషా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- తమాషాలేదు, ఏమీ లేదు. కూర్చోండి.

శ్రీ వై. కిష్టారెడ్డి :- అధ్యక్షా, ఇది అన్యాయం. నాకు అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- దయచేసి కూర్చోండి. కిష్టారెడ్డిగారూ మొన్నటి దాకా బాగున్నారు. ఇప్పుడేమిటి?

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- రికార్డ్ చూడండి సర్. నాకు ఇవ్వలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇట్లా మాట్లాడితే ఎట్లా? పద్ధతి లేకుండా. బెదిరిస్తే ఎట్లా? నాకు తెలీదా? కూర్చోండి. ఇచ్చాను. దివాకరరెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- మాలో మాకు తగాదాలు పెడతారా? ఇవ్వలేదు. రికార్డ్ తెప్పించుకుని చూడండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇచ్చాను. నాకు తెలుసు. రెండు సార్లు ఎట్లా ఇస్తాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- ఆయనకు ఇవ్వండి. నేను ఒప్పుకుంటున్నాను కదా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- మీరు నాకు ఇవ్వలేదు. కావాలంటే చూడండి. ఇచ్చానంటే కూర్చుంటాను. మీరు మర్చిపోతారు.

(ఈ దశలో గౌ. సభ్యుడు శ్రీ వై. కిష్టారెడ్డి (ఇండిపెండెంట్) తనకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 'వెల్'లోకి ప్రవేశించారు.

శ్రీ వై. కిష్టారెడ్డి :- మహబూబ్ నగర్ జిల్లా వెనుకబడిన ప్రాంతం. మాకు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ముందు మీరు మీ సీటుకి వెళ్ళి కూర్చోండి.

(శ్రీ వై. కిష్టారెడ్డి తమ స్థానానికి కూర్చున్నారు.)

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :- ఈ ప్రశ్న వాయిదా వెయ్యండి. రేపు తీసుకోండి. వివరాలు రాలేదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మళ్ళీ వాయిదా ఎందుకు ? ఇంత సేపు చర్చ జరిగింది.

(బెల్)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, ఈ ఆర్.ఆర్.ఎం కార్యక్రమం క్రింద తీసుకున్న పనుల విషయంలో కొన్ని నియోజకవర్గాలకు ఇచ్చారు, కొన్నిటికి ఇవ్వలేదు. ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు కూడా ఈ విధంగా మాట్లాడడం

సబబుగా లేదు. డిస్క్రిమినేషన్ అని, మా ఇష్టం వచ్చినట్లు ఇస్తాము అనడం సరైంది కాదు.

(యింటరప్షన్స్)

సి.ఎం.రిలీఫ్ గురించి చెబుతున్నారు. సి.ఎం. రిలీఫ్ ఫండ్ క్రింద కాన్సర్, గుండె ఆపరేషన్స్‌కి పేషెంట్స్ వస్తే ఎం.ఎల్.ఏ. లెటర్ రిఫర్ చేస్తారు. దానికి, దీనికి లింక్ చెయ్యడం సరైంది కాదు. 20 సంవత్సరాల పాటు పరిపాలన చేస్తానని సి.ఎం. గారు చెప్పారు. జ్యోతిబసులాగా చేస్తామన్నారు. ఇదేనా మరి పరిపాలించే పద్ధతి? ఇది ముఖ్యమంత్రిగారి జాగీరా, తమ ఇష్టం వచ్చినట్లు పంచుతాము అనడానికి నియోజకవర్గం వారీగా ఇచ్చిన లిస్టు టేబుల్ మీద పెట్టమనండి.

**శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :-** నేను స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇది మేము డిస్క్రిమినేషన్ ఇవ్వడం కాదు. డిస్క్రిషన్ ఉంది. బ్యాక్‌వర్డ్ ఏరియాస్ దృష్టిలో పెట్టుకుని, ప్రజాప్రతినిధులు ఇచ్చిన వాటి పైన వర్క్స్‌ని తీసుకొని, సెలెక్ట్ చేశాము. యూనిఫార్మ్‌గా అందరికీ ఇవ్వలేదు. 240 నియోజకవర్గాలలో ఇ.ఎ.ఎస్. లేని చోట, ఎక్కడ గ్రాంట్స్ లేవో అక్కడ ఎక్కువ ప్రయారిటీ ఇచ్చాము.

**శ్రీ గాదె వెంకటరెడ్డి :-** అట్లా జరగలేదు.

(ఇంటరప్షన్)

**శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :-** నేను అనేది మిగతా పార్టీల వారు మాట్లాడవచ్చు. కాంగ్రెస్ పార్టీ దీని మీద మాట్లాడడం చాలా శోచనీయం. ఎందుకు అంటున్నానంటే, మేము అపోజిషన్‌లో 75 మందిమి ఉండి కూడా ప్రతిరోజూ అడిగాము. ఎం.ఎల్.ఎ.లకు ఇవ్వవలసిన డబ్బు ఇవ్వమని అడిగాము. మిత్రపక్షాలు కూడా పోరాడాయి. న్యాయంగా ఇవ్వకపోతే, కోర్టు ద్వారా డైరెక్షన్ వస్తే అప్పుడు ఇచ్చారు. ఆ సంగతి మరచిపోతున్నారు.

(ఇంటరప్షన్)

ఈ రోజు మేము ఎక్కడ డెవలప్‌మెంట్ కావాలో, వీలయినంతవరకూ అందరికీ ఎకామ్‌డేట్ చెయ్యాలని భావిస్తున్నాము. అటువంటివి ఏవయినా ఉంటే తీసుకురండి. ఆ పరిస్థితిలోనూ బట్టి తప్పకుండా కన్సిడర్ చేస్తాము. దయచేసి దీనిని కూడా రాజకీయం చేసే ప్రయత్నం చెయ్యకండి. నా వద్దకు వచ్చి కాంగ్రెస్ పార్టీ వారు కూడా చెప్పారు. వాటిలో కొన్ని కొన్ని ఇచ్చాము. అన్నీ ఇవ్వలేము. మా పార్టీ వారు అడుగుతున్నారు. అన్నీ ఇవ్వాలంటే డబ్బు కావాలి. న్యాయంగా ఉంటే, అక్కడి పరిస్థితులను బట్టి యాక్ట్ చేస్తాము. ఆ విధంగా

కంటే నాకు ఇవ్వండి. తప్పకుండా కన్సిడర్ చేస్తాను అని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- నియోజకవర్గంవారీగా వివరాలు టేబుల్ మీద పెట్టమనండి.

శ్రీ పి. క్రిష్ణారెడ్డి :- మాకు న్యాయం చెయ్యలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- దయచేసి అందరూ కూర్చోండి.

ఖమ్మం జిల్లాలో ఇ.ఎ.ఎస్. నిధుల దుర్వినియోగం

23-

*2914-సర్వశ్రీ ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ) బి. వెంకటేశ్వరరావు (మధిర), ఎస్. వెంకట వీరయ్య (పాలేరు), ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్) కుంజ బొజ్జి (భద్రాచలం) :- పంచాయతీ రాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా: 1993-94, 1994-95 వ సంవత్సరాలలో ఖమ్మంజిల్లాలో ఇ.ఎ.ఎస్. నిధులు దుర్వినియోగము చేయబడిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ నిధుల వినియోగ సర్టిఫికెట్స్‌ను ఎం.బి. పుస్తకాలలో తప్పగా నమోదు (రికార్డు) చేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుకు బాధ్యులైన వారిపై తీసుకున్న చర్యయేమి?

డా. కోడెల శివప్రసాదరావు :- (అ) అవునండి. ఖమ్మంజిల్లాలోని 3 మండలాల్లో అంటే సింగరేణి, ఎల్లందు, టేకులపల్లిలో నిధులు దుర్వినియోగం అయినట్లు వెల్లడయింది.

(ఆ) విచారణ పూర్తి అయిన తర్వాత మాత్రమే, ఎం.బి. పుస్తకాలలో తప్పగా రికార్డు అయిన వివరాలు వెల్లడికాగలవు.

(ఇ) అవునండి. సంబంధిత అసిస్టెంటు ఇంజనీర్లు ఇద్దరిని సస్పెండు చేయడం జరిగింది.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి :- అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో ఇ.ఎ.ఎస్.నిధులు దుర్వినియోగం జరిగిందని అన్నారు. ఎంత మేరకు జరిగింది? ఎంక్వయిరీ అఫీసర్‌ని ఎప్పుడు వేశారు? ఏ స్థాయి అధికారిని వేశారు? ఎప్పటికి పూర్తి చేస్తారు? వర్క్స్ ఇన్స్‌స్పెక్టర్ చనిపోయాడు. అతని పేరుతో రూ. 50,000 అడ్వాన్స్ చెల్లించినట్లు చెప్పారు. ఇది వాస్తవమా, కాదా? వాస్తవం అయితే వర్క్స్ ఇన్స్‌పెక్టర్ స్థాయి అధికారికి రూ. 35,000 అడ్వాన్స్ క్రింద ఇవ్వవచ్చునా? లేదా?

9.40 ఉ. **డాక్టర్ కోడెల శివప్రసాదరావు** :- అధ్యక్షా, సింగరేణిలో రూ. 8,70,663 లు మిస్అప్రాప్రియేషన్ జరిగింది. ఎల్లందులో రూ. 1,66,370 లు టేకులపల్లిలో రూ. 1,69,124 ల మేరకు నిధులు దుర్వినియోగం అయినట్లుగా ప్రభుత్వ దృష్టికి తీసకురావడం జరిగింది. దీనికి సంబంధించి డి.వి.ఎస్.రాజు, ఎ.ఇ.ని సస్పెండ్ చేయడం జరిగింది. ఆయన రిటైర్ అయ్యారు. ఎంక్వయిరీ జరుగుతోంది. అదే విధంగా వహియుద్దీన్, ఎ.ఇ. గారిని సస్పెండ్ చేశాము. అదే విధంగా భద్రాచలం దగ్గర కూనవరంలో శంకరయ్య, ఎ.ఇ. పైన ఈ సందర్భంగానే చర్య తీసుకుంటున్నాము. ఇతను రూ. 3,13,216 లు దుర్వినియోగం చేసినట్లు విదితమైంది. రూ. 40 వేల మేరకు అతని దగ్గర నుంచి రికవరీ చేయడం జరిగింది. అయితే ఇంకా ఎంక్వయిరీ జరుగుతోంది. ఎంక్వయిరీ రిపోర్టు రాగానే ఫర్దర్‌గా వారి మీద చర్య తీసుకుంటాము. పోలీసు కేసులు వీరి మీద కూడా నమోదు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

**శ్రీ ఎన్. నరసింహారెడ్డి** :- ఎంక్వయిరీకి ఏ స్థాయి ఆఫీసరును వేశారు? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

**డాక్టర్ కోడెల శివప్రసాదరావు**:-సంబంధించిన ఇంజనీరింగ్ డిపార్టుమెంటులో ఎస్.ఇ. స్థాయి ఆఫీసర్‌ని ఎంక్వయిరీ చేయడం కోసం అపాయింట్ చేయడం జరిగింది.

**శ్రీ ఎన్. రాఘవరెడ్డి** :- ప్రశ్న వేసి సంవత్సరం అయింది. ఇంత కాలానికి కూడా దాని మీద చర్య తీసుకునే స్థాయిలోనే ఉంది. సస్పెన్షన్ కాదు కదా? రూ. 50 లక్షలు గల్లంతు అయితే రూ. 50 లక్షలు రికవరీ చేయడానికి గాను రూ. 3 లక్షలు రాబట్టారంటున్నారు. ఆ రూ. 3 లక్షలకు కూడా రూ.40 వేల ఆస్థులు రాబట్టారంటున్నారు. దీని వల్ల ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతుంటే కఠినమైన చర్యలు తీసుకోకుండా ప్రశ్న వేసిన తరువాత కూడా దిక్కులేని పరిస్థితి ఉంటే ఎట్లా? అందుకని త్వరగా యాక్షన్ తీసుకొని సంబంధిత అధికారుల దగ్గర ఉన్న ఆస్థులను జప్తు చేసి డబ్బు రాబట్టడానికి ఏమి చర్యలు తీసుకుంటారు?

**డాక్టర్ కోడెల శివప్రసాదరావు** :- గౌరవ సభ్యులు చెప్పినట్లు రూ. 50 లక్షలు కాదు. సుమారు రూ. 15 లక్షలు దుర్వినియోగం జరిగింది. ఎమౌంటు అని కాకుండా వారి మీద కఠినమైన చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఇది ఇ.ఎ.ఎస్. ప్రోగ్రాం, కంటిన్యుయస్ ప్రోగ్రాం.

**శ్రీ ఎన్. రాఘవరెడ్డి** :- ఆస్థులు జప్తు చేసి ఆ డబ్బు రాబట్టండి.

**డాక్టర్ కోడెల శివప్రసాదరావు** :- ఆస్థులు జప్తు చేయాలన్నా కంప్లీట్‌గా విచారణ రిపోర్టు రావాలి. ప్రిస్క్రైబ్డ్ ప్రొసిజర్ ఉంది. ఎట్లా పడితే అట్లా చేయడానికి అవకాశం లేదు. అందులో ఒకరు రిటైర్ అయ్యారు. ఒకరి దగ్గర

రికవరీ చేశాము. ఏ చర్యలు తీసుకోవాలన్నా డిటెయిల్డ్ ఎంక్వయిరీ రిపోర్టు రావాలి. రాగానే తీసుకుంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఏ తేదీన ఎంక్వయిరీ ఆఫీసర్‌ని వేశారు? ఎంత కాలం పట్టింది?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు :- కంప్లయింట్ 1995 డిసెంబరులో వచ్చింది. రాగానే రెండు నెలల్లోనే ఎంక్వయిరీ ఆఫీసర్‌ని వేయడం జరిగింది. అదే విధంగా నవంబరు, 1995 లో వహీయుద్దీన్ అనే వారి మీద రావడం జరిగింది. వారి మీద కూడా వెంటనే చేయడం జరిగింది. వారికి మోమో కూడా ఇవ్వడం జరిగింది. అయితే వహీయుద్దీన్ అనే ఆఫీసర్ అబ్‌స్కాండ్‌లో ఉన్నారు. అందుకని వారి మీద పూర్తి చర్యలు తీసుకోవడానికి వీలు కాలేదు. ఎక్కడా ఆచూకీ దొరకడం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- 1995లో వేశారు. 1996 డిసెంబర్ అయిపోయింది. ఇప్పుడు ఫిబ్రవరి, 1997 కి వచ్చాము. ఒక సంవత్సరం రెండు నెలలు అయింది. ఇంత కాలం ఏం చేస్తున్నారు? గవర్నమెంట్ డబ్బు దుర్వినియోగం అయింది కదా?

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :- ఎంక్వయిరీ ఆఫీసర్ కూడా కొల్యూడ్ అయ్యారు.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు :- 1995 నవంబరులో కంప్లయింట్ రావడం జరిగింది. వచ్చిన తరువాత వెంటనే రెండు నెలల్లో వారి మీద ఎంక్వయిరీకి ఆదేశించడం జరిగింది. రిపోర్టు ఇంకా పూర్తిగా రావలసి ఉంది. రెండు, మూడు నెలల్లో పూర్తిగా చర్యలు తీసుకుంటాము.

## విద్యానగర్‌లోని భూమి అనధికృత ఆక్రమణ

**24-**

*3489 - సర్వశ్రీ జి. విజయరామారావు (*గజ్వేల్*), ఎల్.బి. దుక్కు (*శృంగవరపుకోట*), జి. రామమోహన్ (*గన్నవరం*):- పురపాలక శాఖమంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విద్యానగర్‌లోని జ్యోతిబాలమందిరం పాఠశాల సమీపాన పురపాలక సంస్థకు చెందిన ఐదు ఎకరాలభూమి కొందరు భూకబ్జాదారుల అనధికృత అధీనంలోనున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అప్పటి ఎం.సి.హెచ్. కమీషనరు అనధికృత ఆక్రమణదారులను తొలగించుటకు శ్రద్ధ తీసుకొని, 'ఈ భూమి ఎం.సి.హెచ్. కు చెందినది' నోటీసు బోర్డులను పెట్టినారా;

(ఇ) భూ కబ్జాదారులు ఒక నెల క్రితం ఎం.సి.హెచ్. బోర్డులను తీసివేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయినచో, అందుపై తీసుకున్న చర్యయేమి?

మునిసిపలు పరిపాలనా శాఖామంత్రి (శ్రీ బి. సత్యనారాయణ మూర్తి) :-
(అ) లేదండి.

(ఆ) అవునండి.

(ఇ) అవునండి.

(ఈ) ప్రస్తుతం ఈ భూమి హైదరాబాదు మునిసిపలు కార్పోరేషను స్వాధీనంలోనే ఉన్నది. సదరు స్థలంలో అన్యాయాక్రమణలు / అనధికృత కట్టడాలు ఏమీ లేవు.

డాక్టర్ జి. విజయరామారావు :- మంత్రిగారి సమాధానాల్లో ఏ సమాధానాల్లో నిశ్చలత కనిపించడం లేదు. ఏ సమాధానంలో లేదు అన్నారు. 'బి' కి 'సి' కి ఔను అన్నారు. ఈ ప్రశ్న సెప్టెంబర్‌లో వేయబడింది. సెప్టెంబరులో నెల క్రితం ఆ భూమి కబ్జాలో ఉంది. ఇది అడిక్‌మేట్ ప్రాంతంలో విద్యానగర్ ప్రాంతంలో ప్రధానమైన స్థలంలో ఉన్న భూమి కబ్జాకు గురయింది. మునిసిపల్ కార్పోరేషన్ వారు వేసిన బోర్డు కూడా తీసి వేయడం జరిగింది. అయితే అందులో 'సి' ఆన్సర్‌లో ఔను అంటున్నారు. మొదటి ప్రశ్నకు లేదు అంటున్నారు. చివరకు ఇప్పుడు మాత్రం మునిసిపల్ కార్పోరేషన్ అధీనంలో ఉంది అంటున్నారు. ఒకటి మాత్రం మనకు ఫాక్ట్యుయల్‌గా కనిపించేది ఏమంటే This particular land is under continuous threat of encroachement, Sir. చాలా రోజుల నుంచి చాలా మంది ఆ భూమిపైన కన్నువేసి ఉంచారు. ఇప్పుడున్న పరిస్థితిలో ఆ భూమిని కాపాడి చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టి ఫెన్సింగ్ వేసి అయినా మునిసిపల్ కార్పోరేషన్ వారు ఆ భూమిని కాపాడతారా? లేదా?

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి :- గౌరవ సభ్యులు మాట్లాడుతూ రెండవ దానికి ఔనండి అన్నారని అంటున్నారు. దీనిలో రెండు ప్రశ్నలున్నాయి. ఒకటి అనధికృత ఆక్రమణదారులను తొలగించడానికి, రెండవది బోర్డు పెట్టారా అన్నది. బోర్డు పెట్టారా అంటే ఔను అన్నాను. వాస్తవంగా అయితే మునిసిపల్ కార్పోరేషన్ వారు అక్కడ బోర్డు పెట్టారు. ఒక రాత్రికి రాత్రి ఆ బోర్డు తీసి వేయడం జరిగింది. తీసివేసిన తరువాత యాక్ట్యుయల్‌గా అయితే మళ్ళీ బోర్డు పెట్టారు. సర్వే నెం. 24 లో 3 ఎకరాల 40 సెంట్లు, సర్వే నెం. 13లో 84 సెంట్లు మొత్తం 4 ఎకరాల 24 సెంట్లు. ఈ భూమి పూర్తిగా మునిసిపల్ కార్పోరేషన్ అధీనంలో ఉంది. ప్రస్తుతానికి దానిని డంపింగ్ యార్డ్‌గా వాడుతున్నాము. అదీ కాకుండా ఫెన్సింగ్ గురించి అడుగుతున్నారు. ఇప్పుడు బుల్డోజర్స్‌తో లెవల్స్ చేస్తున్నాము. లెవెలింగ్ పూర్తి చేసిన వెంటనే ఫెన్సింగ్ పెట్టి అది పూర్తిగా మునిసిపల్ కార్పోరేషన్ స్వాధీనంలో వాడుకోవడం జరుగుతోంది.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :- అధ్యక్షా, మొదటి ప్రశ్నకు 'లేదండీ' అన్నారు. రెండవ దానికి, మూడవ దానికి 'ఔనండి' అన్నారు. దీనికి అర్థం ఏమిటి? మునిసిపల్ యొక్క భూమి ఎవరి ఆక్రమణలో లేదు అన్నారు. మళ్ళీ తరువాత ఉన్నది అన్నారు. మళ్ళీ బోర్డు తీసుకుపోయినట్లు చెప్పారు. దీనివల్ల స్పష్టంగా అర్థం అవుతున్నదేమంటే ఇది స్పష్టంగా భూమిని ఆక్రమణ చేస్తున్నారు. ఇప్పుడు ఆక్రమణదారులను తొలగించడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పండి.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి:- ఒక ప్రశ్నలోనే రెండు ప్రశ్నలున్నాయి. మీరు చూడండి. నోటీసు బోర్డులు ఉంచారా అన్నది ఒకటి, భూమి ఆక్రమణ చేశారా అన్నది మరొకటి. భూమి ఆక్రమణ లేదన్నాము. బోర్డు పెట్టిన దానికి 'ఔను' అన్నాము. అక్కడ ఎంక్రోచ్ మెంట్ జరగలేదు. వాస్తవంగా జరిగిందేమంటే మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన స్థలం అని బోర్డు పెట్టారు. ఒక రాత్రి బోర్డు తీసి వేశారు. ఆ భూమిని ఎక్వైయిర్ చేయలేదు. ఒక్క బోర్డు మాత్రమే రాత్రికి రాత్రి తొలగించారు. తరువాత మళ్ళీ మేము బోర్డు లేకపోవడం చూసుకుని మళ్ళీ మా అధీనంలోకి తీసుకున్నాము. డంపింగ్ యార్డ్‌గా వాడుతున్నాము. దాని పైన కాంపౌండ్ వాల్ కట్టాలి.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :- భూమి ఎవరిది?

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి :- మునిసిపల్ కార్పోరేషన్‌దే.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :- మునిసిపాలిటీ భూమి అయినప్పుడు వారిని తొలగించడానికి ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి:- ఆక్రమణలో లేదు. ఒక్క బోర్డు మాత్రం తొలగించారు.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:- బోర్డు తొలగించారు. అది ఎవరి అధీనంలో ఉంది.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి :- మునిసిపల్ కార్పోరేషన్ వారి అధీనం లోనే ఉంది.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :- ఇప్పటికీ మునిసిపల్ కార్పోరేషన్ వారి అధీనం లోనే ఉందా? ఉంటే సంతోషం.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి :- ఈ క్వశ్చన్ కోసం నిన్న కూడా మా అధికారులు వెళ్ళి చూసి వచ్చారు. ఇప్పటికి అది మా అధీనంలోనే ఉంది.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్) :- అధ్యక్షా, ఇది ముషీరాబాద్ నియోజక వర్గంలోని. అడికిమెట్‌లో ఉన్న స్థలం. ఇది ప్రభుత్వ భూమి. చాలా కాలం నుంచి ఇక్కడ మునిసిపల్ కార్పోరేషన్ గార్బేజ్ డంపింగ్ చేస్తున్నారు. చుట్టు ప్రక్కల ఉన్న స్కూల్స్ ఆ ప్రాంతంలో నివసించే వారు కంప్లయింట్ ఇస్తే కొంతమంది ఆక్రమణ చేసుకోవడానికి అప్పడే ప్రయత్నం చేసి కొంత

ఇళ్ళు కట్టుకోవడానికి మెటీరియల్ కూడా డంప్ చేశారు. నేను ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ జన్నత్ హుస్సేన్ గారితో అక్కడకు పోయి ఇన్స్పెక్షన్ చేసి బుల్డోజర్స్ పెట్టి లెవల్ చేశాము. చేసిన తరువాత గేటు పెట్టి మునిసిపల్ కార్పోరేషన్‌కి సంబంధించిన బోర్డు ఒకటి పెట్టారు, 1994 లో. కాని ఈ మధ్యన నేను మళ్ళీ ఒకసారి పాద యాత్రకు వెళ్ళినప్పుడు మునిసిపల్ కార్పోరేషన్ బోర్డును తొలగించి ఒక ప్రైవేట్ వ్యక్తి బోర్డు పెట్టారు. పెట్టి ఆ భూమిని అమ్ముకున్నాడు. డబ్బు తీసుకున్నాడు. మళ్ళీ నేను వెంటనే ఇప్పుడున్న కమీషనర్ పన్వర్‌గారికి ఒక లెటర్ వ్రాసి, టెలిఫోన్ చేసి మాట్లాడాను. ఎవరో ఎన్‌క్రోచ్ చేస్తున్నారన్న మాట వారి దృష్టికి తెచ్చాము. దాని మీద అధికారులను పంపించి యాక్షన్ తీసుకున్నారు. ఒక్క మాట మాత్రం వాస్తవం. విజయరామారావు గారు ఏదయితే ప్రశ్న వేశారో అది ఈ రోజుకు కూడా దానిని అక్రమించుకుని ఉన్నారు. ఏమీ కట్టడాలు జరగలేదు కాని ఆక్రమించి డబ్బు వసూలు చేస్తున్నారు. దానిని కాజేయడానికి ప్రయత్నం చాలా గట్టిగా తీసుకున్నారు. దాని పైన మంత్రి గారికి మనవి చేస్తున్నాను. గట్టి చర్య తీసుకోకపోతే కష్టం. దానిని పార్క్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

9.50 ఉ. అది కార్పోరేషన్‌కు చెందిన గార్బేజి స్థలం. మీకు సమాచారం ఉందో, లేదో కాని, దానిని ఆక్రమించుకోవడానికి కొంత మంది ప్రయత్నము చేస్తున్నారు. కాబట్టి ఆ స్థలాన్ని ఆక్యుపై చేయకుండా ఆ స్థలాన్ని పార్క్‌గా చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి :- గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, తప్పని సరిగా త్వరలోనే ఆ స్థలం చుట్టూ కాంపౌండ వాల్ కట్టవలసిందిగా మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని, ఆ స్థలాన్ని కార్పోరేషన్ స్వాధీనంలోనే ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు హామీ ఇస్తున్నాను.

శ్రీ సి. కృష్ణ యాదవ్ (హిమాయత్‌నగర్) :- అధ్యక్షా, బోరారం క్యారీ వద్ద ప్రభుత్వానికి చెందిన సుమారు రెండు ఎకరాల భూమి ఉంది. ఆ స్థలాన్ని కూడ ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆరు నెలల నుండి అధికారులకు, జిల్లా కలెక్టరుకు చెప్పినా, వారు ఏమి యాక్షన్ తీసుకోవడం లేదు. కొంతమంది ఆక్రమణదారులు అక్కడ బోర్డులు పెట్టి, స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు అక్కడ వర్క్స్ జరుగుతున్నాయి. కాబట్టి వెంటనే అధికారులను అక్కడకు పంపించి, వాటిని ఆపించి, ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొంటారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి :- గౌరవసభ్యులు అందుకు సంబంధించిన వివరాలిచ్చినట్లయితే, తప్పకుండా యాక్షన్ తీసుకొంటాం.

శ్రీ బద్దం బాల్ రెడ్డి (కార్వాన్) :- అధ్యక్షా, కార్పొరేషన్‌కు చెందిన స్థలాలు గాని, ప్లే గ్రౌండ్స్ గాని, పార్క్ స్థలాలు గాని భూఆక్రమణదారులు ఆక్రమించుకొంటున్నారు. కార్పొరేషన్‌లో ఉండే స్టాండింగ్ కమిటీ ఈ విషయంలో సరిగా పనిచేయడం లేదన్నది వాస్తవమా, కాదా? ఇప్పుడు మంత్రిగారు చెప్పిన సమాధానంలో ఆక్రమణదారులు ఎవరో చెప్పలేదు. సిటిలో దాదాపు 75 శాతం పార్కులు, ప్లే గ్రౌండ్లు ఆక్రమణకు గురవుతున్నాయి. వాటన్నింటిని కార్పొరేషన్ స్వాధీనంలోకి తీసుకోవడానికి చర్యలు తీసుకొంటారా లేదా? ఆ భూముల్ని కాపాడటానికి వాటి చుట్టూ కాంపౌండ్ వాల్స్ గాని, ఫెన్సింగ్ గాని వేస్తారా? అదో రకంగా ఈ యొక్క భూముల్ని కాపాడటంలో కార్పొరేషన్ పూర్తిగా విఫలమవుతున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారిని నేను కోరేది - మున్సిపల్ స్థలాలకు చుట్టూ కాంపౌండ్ వాల్స్ కట్టడానికి మీ ద్వారా ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, కృష్ణయాదవ్, బాల్ రెడ్డి గారు, కోదండరెడ్డిగారు ఏదయితే చెప్పారో అవన్నీ వాస్తవాలు. హైదరాబాద్‌లో ఇది ఒక వ్యాపారంగా తయారయిపోయింది. కొంత మంది ఇందులో ప్రొఫెషనల్స్‌గా తయారయిపోయి, ప్రభుత్వ భూమి ఎక్కడ ఉంటే, ఆ భూమిని అక్యుపై చేసుకోవడం, అదే మాదిరిగా మరి కొంత మంది రాంగ్‌ఫుల్ డీడ్స్ రిజిస్ట్రేషన్స్ చేయడం, పాత డాక్యుమెంట్స్ తీసుకొని, నిజాం పీరియడ్‌కు సంబంధించిన భూములకు కూడ రిజిస్ట్రేషన్ చేసి, ల్యాండ్ ఎన్‌క్రోచ్ చేసి, ఆ విధంగా తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టిస్తూ వ్యాపారం చేసుకొంటున్నారని మీకు తెలియచేసుకొంటున్నాను.

అందుకనే, ఇటీవల స్టెర్న్ యాక్షన్ తీసుకొంటున్నాం. రాష్ట్ర మొత్తంగా ఆదేశాలివ్వడం జరిగింది - ఎం.ఆర్.ఓ., ఆర్.డి.వో.లు ఒక "ప్రోహిబిటర్ బుక్" పెట్టుకొని, ఇటువంటి ల్యాండ్స్ ఉన్నట్లయితే, వాటి వివరాలను అన్ని రికార్డు చేయడం, ఫిజికల్ వెరిఫికేషన్‌ను వారు చేయవలసిన అవసరం ఉంది. ఒకవేళ ఆ అధికారి ట్రాన్స్‌ఫర్ అయినట్లయితే, వేరే ఎం.ఆర్.ఓ.కు గాని, ఆర్.డి.వో. కు గాని ఫిజికల్‌గా ఆ బుక్‌ను హ్యాండోవర్ చేసిన తరువాతనే డ్యూటీ డిస్చార్జ్ చేయమని కూడ చెప్పడం జరిగింది. ఆ విధంగా ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. అయితే హైదరాబాద్‌లో మీరు చెప్పినట్లుగా, మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన కన్సర్న్డ్ రెస్పాన్సిబుల చేస్తాం. ప్రయివేట్ భూముల్ని ఏ విధంగా సూపర్‌వైజ్ చేసుకోంటామో, అదే విధంగా ప్రభుత్వ భూముల్ని సూపర్‌వైజ్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఒకవేళ ఏ అధికారి పీరియడ్‌లో అయినా ఇటువంటి అవకతవకలు జరిగినట్లయితే ఆ అధికారి మీద యాక్షన్ తీసుకొంటామని కూడ మీకు తెలియచేసుకొంటున్నాను.

ఎక్కడెక్కడ అయితే గవర్నమెంట్ ప్లే గ్రౌండ్స్, పార్క్‌లు ఉన్నాయో,

వాటి చుట్టూ కాంపౌండ్ వాల్స్ కట్టడానికి, ఫెన్సింగ్ వేయడానికి వీలైనంత వరకు డబ్బులు శాంక్షన్ చేస్తాం. అవసరమయితే ఒక ప్రాపర్టీని అమ్మి, మిగిలిన ప్రాపర్టీస్‌ను ప్రొటెక్ట్ చేయడానికి చర్యలు తీసుకొంటామని కూడ మీకు నేను తెలియచేసుకొంటున్నాను.

## 'నెడ్‌క్యాప్' లో నిధుల దురుపయోగం

**25-**

*3601- (హెచ్)-సర్వశ్రీ కె. చిట్టినాయుడు (పాడేరు), ఎన్. జయరాజు (నాగూర్), జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):-ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1992-93, 19993-94 సంవత్సరాలలో " నెడ్‌క్యాప్" లో పెద్ద ఎత్తున నిధుల దురుపయోగము, అవినీతి జరిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అవినీతిపరులైన అధికారులపై తీసుకోదలచిన చర్యయేమి;

(ఇ) "నెడ్‌క్యాప్" ను పునర్నవీకరించుటకు తీసుకుంటున్న చర్యలేమి?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- (అ,ఆ,ఇ) )1990-92 సంవత్సరా కాలంలో కృష్ణాజిల్లా, అదిలాబాద్ జిల్లా లోని రెండు వేర్వేరు కేసులలో రూ. 30,522/-ల మొత్తాన్ని అధికంగా చెల్లించినట్లుగా కనుగొనడమయింది. రెండు కేసులలోనూ బాధ్యతగల సంబంధిత అధికార్లను గుర్తించి, వారి జీతాలనుండి పై మొత్తాన్ని రాబట్టడానికై ఉత్తరువులు జరీచేయడం జరిగింది. వసూలు చేయడం జరుగుతున్నది.

కృష్ణా జిల్లాలో చేసిన అధిక చెల్లింపుల కేసుతో సంబంధం ఉన్న శ్రీ పి. నాగముని, అసిస్టెంటు టెక్నీషియన్‌కు షోకాజ్ నోటీసును జారీ చేయడమయింది. కానీ అయన హైకోర్టుకు వెళ్ళి 1-9-1993 న స్టే ఉత్తరువులు పొందారు. ఈ విషయంలో నెడ్‌క్యాప్ లిమిటెడ్ కౌంటరును దాఖలు చేసింది. కేసు విచారణకు రావలసి ఉన్నది.

శ్రీ కె. చిట్టినాయుడు :- అధ్యక్షా మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో 1990-92 సంవత్సరాల కాలంలో నెడ్‌క్యాప్ ద్వారా పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని మంత్రిగారు చెప్పారు. అయినచో, అందుకు తీసుకొన్న చర్య ఏమిటి? ఈ నెడ్‌క్యాప్ ద్వారా ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని అనేక ప్రాంతాల్లో సోలార్ లైట్స్ సరిగా పనిచేయడం లేదు. అందులో అనేక అవకతవకలు జరిగాయి. అయితే ఇప్పుడు మంత్రిగారు లేదంటున్నారు. కాబట్టి ఈ విషయమై హౌస్ కమిటీ వేసినట్లయితే, కొన్ని లక్షల రూపాయల కుంభకోణం బయటకు వస్తుంది.

శ్రీ తుమ్మల నాగేశ్వరావు :- అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన విషయం రెండు కేసులకు సంబంధించిన అవినీతి కార్యక్రమాలు. అందుకు బాధ్యులైన

అధికారులకు శిక్ష వేయడం జరిగింది. వారి దగ్గర నుండి డబ్బు రికవరీ చేయడం జరిగింది. అయితే చిట్టినాయుడుగారు వేరే సోలార్ సిస్టమ్ గురించి అడుగుతున్నారు. దాని గురించి సోమవారం క్వశ్చన్ కూడ వస్తున్నది. ఆ రోజు చర్చించి, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :- అధ్యక్షా, ఎక్సెసెస్ పేమెంట్ జరిగినట్లు గవర్నమెంట్ తెలియజేస్తున్నది. అదే విధంగా కన్సర్న్డ్ అసిస్టెంట్ టెక్నీషియన్ మీద యాక్షన్ తీసుకొన్నామని కూడ మంత్రిగారు చెపుతున్నారు. అన్ని విషయాలు తెలియచేసినప్పటికీ కూడ, ఈ యొక్క కేసుల్లో గవర్నమెంట్ తరపున కౌంటర్స్ వేయడంలో చాల ఇన్‌డిస్‌క్రిమినేట్ డిలే అవుతున్నది. ఈ రోజున జ్యుడీషియల్ యాక్టివిజమ్ పెరిగిపోతున్న తరుణంలో గవర్నమెంట్ తరపున వేయవలసిన కౌంటర్స్, అపీల్స్ విషయంలో చాలా డిలే అవుతున్నది. అదే విధంగా స్టే ఆర్డర్స్ వచ్చినప్పుడు, ఆ స్టేను వెకేట్ చేయించడానికి కూడ ప్రభుత్వంపరంగా చాల టైమ్ తీసుకొంటున్నారు. కాబట్టి ఒక నిర్ణీత గడువులో వెంటనే కౌంటర్స్, అప్పీల్స్ వేయాలని ప్రభుత్వం ఒక డైరెక్షన్ అన్ని డిపార్టుమెంట్స్‌కు ఇవ్వవలసిన అవసరం ఉంది. 1993లో ఆ అధికారిని సస్పెండ్ చేశారు. ఇంతవరకు కౌంటర్ వేయలేదు. ఇప్పుడు అసెంబ్లీలో క్వశ్చన్ వచ్చింది కాబట్టి కౌంటర్ వేస్తామంటున్నారు అని నా అభిప్రాయం.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అప్పలసూర్యనారాయణగారు చెప్పింది వాస్తవం. జ్యుడిషియల్‌లో లేట్ అవుతున్న మాట వాస్తవం. 1993-94 కు సంబంధించిన కేసులన్నీ ఈ సంవత్సరం హియరింగ్‌కు వస్తున్నాయి. ఈ కేసు కూడ వచ్చే అవకాశం ఉంది. లేట్ కాకుండా, డిపార్టుమెంట్‌పరంగా వెంటనే కౌంటర్ వేయడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- దుర్వినియోగం చేసిన అధికారుల నుండి కొంత మొత్తం రాబట్టామని చెప్పారు. వసూలు చేయడం జరుగుతున్నదన్నారు. ఎంత వసూలు చేశారు? వాళ్లు తిన్నది ఎంత, మీరు వసూలు చేసింది ఎంత? అసలు, వసూలు చేయడానికి చర్యలు ప్రారంభించారా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, 30 వేల రూ.ల చిల్లర దుర్వినియోగం అయిందని చెప్పాను. ఒక అధికారి దగ్గర నుండి ఆయన జీతం నుండి రూ. 13,600 లు వసూలు చేయడం జరిగింది. రెండవ అధికారి నుండి నెలకు 500 రూ.లు చొప్పున ఆయన జీతం నుండి వసూలు చేయమని ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది.

## ప్రైవేట్ విద్యాసంస్థలకు గ్రాంట్-ఇన్-ఎయిడ్

**26—**

***3627-** సర్వశ్రీ గాదె వెంకటరెడ్డి, ఎం. కోదండరెడ్డి, డి.ఎల్. రవీంద్రా రెడ్డి (మైదుకూరు), కె. లక్ష్మీనారాయణ (పెదకూరపాడు), డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్), కె. రాంభూపాల్ రెడ్డి (పాణ్యం), కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాల్‌కొండ), ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు), డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్), ఎం. శిఖామణి (కోడుమూరు), కె. బాపిరాజు:- ఉన్నత విద్యాశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని ప్రైవేటు విద్యాసంస్థలకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ లో 10 శాతం కోత విధించుటకు ప్రభుత్వమునకేదేని ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, అందుపై తీసుకున్న చర్యయేమి?

ఉన్నత విద్యాశాఖమంత్రి శ్రీ జి. ఎం.సి. బాలయోగి :- (అ) అట్టి ప్రతిపాదన ఏదీ లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- ఈ రాష్ట్రంలో ప్రయివేట్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో కొన్ని మంచి ఇన్‌స్టిట్యూషన్స్ కూడా ఉన్నాయి. 1985 వరకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇచ్చే పరిస్థితి ఉన్నది. 1985 తరువాత దానిని తీసివేసారు. అదే విధంగా కొత్తగా సెక్షన్స్ వస్తే వాటికి గ్రాంట్స్ ఇవ్వడం మానివేశారు. ఇప్పుడు కంప్యూటర్స్ వంటి లేటెస్ట్ టెక్నికల్ సెక్షన్స్ వస్తున్నాయి. వాటికి కూడ ఎయిడ్ ఇవ్వడానికి నిరాకరించడం జరిగింది. కాబట్టి ఒకటి, ఏమైనా మాడిఫై చేసి, టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించినంత వరకు ఇన్‌స్టిట్యూషన్స్ పెడితే ప్రతి సెక్షన్ కొత్తగా ఓపెన్ చేసినట్లయితే గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ ఇవ్వడానికి అవకాశం ఉందా? ఇక రెండవది, 10.00 ఉ. ప్రైవేటు ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్సుకు 10 శాతం కట్ చేయాలని, వాళ్ళు రిప్రజెంటేషను యిచ్చారని రూమర్సున్నాయి. దీనికి ప్రభుత్వం కేటగారికల్‌గా ఎష్యూరెన్సు యివ్వాలి. Modifications and revised policy of the Government regarding institutions so far as Colleges are concerned and Sections are concerned – దీనిలో టెక్నికల్‌కు సంబంధించి మాడిఫై చేసే ఆలోచన ఏదైనా వుందా?

శ్రీ జి.ఎం.సి. బాలయోగి :- అధ్యక్షా, గ్రాంట్-ఇన్-ఎయిడ్ గురించి గౌరవ సభ్యులందరికీ తెలిసిందే. ఫస్టు మార్చి 1985 నాటికి మొదలుపెట్టిన కాలేజీలు రాష్ట్రం మొత్తం మీద 199 డిగ్రీ కాలేజీలకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ యిస్తున్నాము. 210 జూనియర్ కాలేజీలకు కూడా గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఎడ్మిట్ కావడం జరిగింది. 3 కాలేజీలు ప్రభుత్వం వద్ద పెండింగున్నాయి. పెండింగు అంటే -

ఒక కాలేజీ పెండింగు వుంది. రెండవ కాలేజీ ఫార్మాలిటీస్ పూర్తి చేయలేదు. మూడవది, సికిందరాబాదు వెస్లీ కాలేజీ తమకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ అవసరం లేదని చెప్పడం జరిగింది. 14 కాలేజీలు అడిషనల్ సెక్షన్సు గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ అడ్మిట్ కావడం కోసం పెండెన్సీలో ప్రభుత్వం వద్ద వున్నాయి. ఈ 14 కూడా గవర్నమెంటు రూల్సుకు వ్యతిరేకంగా సెక్షన్సు పెట్టారు. వీటి రాటిఫికేషను కొరకు ప్రభుత్వం వద్ద పెండింగు వున్నాయి. వారు చెప్పిన 10 శాతం కట్ విషయమై ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- గ్రాంట్ ఇన్ ఎయిడ్ చాలా లిమిట్‌గా వుంది. చేసే దానిలో కూడా డిస్క్రిమినేట్ చేసి, కొన్నిటికే యిస్తున్నారు. వారి అభీష్టం మేరకు యిస్తున్నారే తప్ప ఒక క్రైటీరియా అంటూ లేదు. ఒక ప్రిన్సిపుల్ పెట్టుకొని, ఆ కండిషన్సు ఫుల్‌ఫిల్ చేస్తే ఆ కాలేజీలన్నింటికీ యిస్తామని జి.ఓ. యివ్వడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ జి.ఎం.సి. బాలయోగి :- ఇనస్ట్రక్షన్సు క్లియర్‌గా వున్నాయి. 1985వ సంవత్సరం నాటికి స్టార్ట్ అయి, 5 సంవత్సరాలు పూర్తి చేసి, కండిషన్సు ఫుల్‌ఫిల్ చేసిన కాలేజీలకు గ్రాంట్-ఇన్- ఎయిడ్ చేయడం జరిగింది. తగినంత విద్యార్థుల సంఖ్య, వర్క్‌లోడు, బిల్డింగ్సు ఉండి, కార్పస్‌ఫండు కట్టి టైములో వచ్చిన కాలేజీలను గ్రాంట్-ఇన్-ఎయిడ్‌కు ఎడ్మిట్ చేయడం జరిగింది. ఇందులో ఎటువంటి డిస్క్రిమినేషనూ లేదు.

## PAYMENT OF SALARIES TO DOCTORS

27—

*3601-(F)-Q.- Sarvasri Asaduddin Owaisi (Charminar) and M.A. Gafoor:- Will the Minister for Medical and Health be pleased to state:

(a) whether it is a fact that 500 M.B.B.S. Doctors were taken into service in batches in the State in the years 1986, 1989, 1991 and 1993 on a honourarium of Rs. 50/- per day;

(a) whetehr it is also a fact that they had claimed for full salary and their cases were rejected by the Government and they went in appeal in Tribunal and then the Supreme Court;

(c) whether it is also a fact that the Supreme Court in its final judgement in November, 1995 ordered for payment of arreas of salary to be paid to them from 01-04-1990;

(d) if so, the period by which judgement will be implemented; and

(e) if not, the reasons therefor?

**Minister for Health, Medical and Family Welfare (Dr. N. Janardhana Reddy):-** (a) It is a fact that about 450

Doctors were appointed on Daily wage Honourium basis in batches in the State on an honororium of Rs. 50/- per Non-Tribal and Rs. 75/- for Tribal per day for those working in Rural and Tribal areas respectively during 1986. No daily honororium Doctors appointed afresh during the years 1989, 1991 and 1993.

(b) It is a fact that they have represented for regularisation of their services from the date of their joining as Daily Honororium Doctors and requested for allowing full pay and allowances on par with regular Civil Asst. Surgeons which was not accepted by the Department as these doctors have joined on Daily Honororium basis. Thereon they have approached the APAT/High Court and the Supreme Court of India.

(c) Yes. The Supreme Court of India in their Judgement have directed that the applicants in C.A. No. : 4919/89 as well as Writ Petitioners whose services were regularaised from 01.04.1990 should be given regular pay scales of Civil Assistant Surgeon with effect from 01.04.1990 along with arrears.

(d) The Judgement of Honourable Supreme Court of India wherein it is ordered for payment of arrears of salary to the applicants who approached the APAT High Court and the Supreme Court of India from 01.04.1990 till the date of their regularisation is under active consideration.

(e) Does not arise.

(Interrruptions from Sri N. Raghava Reddy and Sri Ch. Vittal Reddy insisting the answer to be read out in Telugu)

**Dr. N. Janardhan Reddy** :- Sir, this is a question put by Sri Asaduddin Owaisi. That is why I am giving answer in English Otherwise it will be difficult for the Hon'ble Member who has put the question to understand the reply.

**Sri Asaduddin Owaisi** :- Sir, I thank the Hon'ble Minister for being kind enough to speak in English.

Sir, since the pronouncement of the judgement by the Supreme Court, this issue is pending in the Medical and Health Department. The Supreme Court has categorically said that the services of the doctors should be regularised and they should be paid for the services they have rendered, but so far, the answer says that, the issue is under active consideration. It is a matter pertaining to nerarly 450 doctors, whose livelihood is at stake. Since merely stating that the issue is under active consideration is not enough, I request that the judgement of the Supreme Court should be implemented immediately and whatever arrears are due to them should be paid to them immediately. Sir, this is an important issue which we cannot procrastinate and it should be dealt with immediately.

**Dr. N. Janardhan Reddy** :- Sir, the suggestion of the Hon'ble Member is under active consideration.

## పోలవరం ప్రాజెక్టు

28—

* 5499- శ్రీ కర్రాసుబ్బారెడ్డి (కోయిలకుంట):- పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్ర జలసంఘము (సి.డబ్ల్యూ.సి.) వారు పరిశీలించి చెప్పిన అంశాలను అమలు చేసిన పిమ్మట సవరించిన ప్రాజెక్టు నివేదికను రాష్ట్రప్రభుత్వం సమర్పించవలసియున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, కేంద్రజల సంఘము వారు సూచించిన మార్పులేమి;

(ఇ) కేంద్రజల సంఘం వారు పరిశీలించి చెప్పిన అంశాలకు, అభ్యంతరాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు తమ అమలు నివేదికను పంపినదా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- (అ) అవునండి.

(ఆ) కేంద్రజల సంఘం 1983 నుండి 1995 వరకుగల కాలంలో 71 సెట్ల వ్యాఖ్యానాలను పంపించింది. అన్ని సెట్ల వ్యాఖ్యానాలకు సమాధానాలను కేంద్ర జలసంఘానికి పంపించడం జరిగింది. పైన పేర్కొన్న వ్యాఖ్యానాలకు అదనంగా, పంట నీటి అవసరాలు, జలప్రణాళిక, సంయుక్త వినియోగం మున్నగువంటి అంతర్ రాష్ట్ర విషయాలపై 1996 డిసెంబర్‌లో కేంద్రజలసంఘం నుండి మరి కొన్ని వ్యాఖ్యానాలు .అందాయి. ఈ వ్యాఖ్యానాలకు సమాధానాలను సమర్పించేందుకు చర్య తీసుకోవడమవుతున్నది.

(ఇ) అవునండి. ప్రస్తుత 1996-97 ఎస్.ఎస్.ఆర్. ను అనుసరించడం ద్వారా 1996, డిసెంబరు వరకు అందిన క్రింద జల సంఘం వ్యాఖ్యానాలను పరిశీలిస్తూ మార్పుచేసిన ప్రాజెక్టు నివేదికను తయారు చేయడమవుతున్నది.

శ్రీ వంకా సత్యనారాయణ :- సార్, మంత్రిగారు తమకు వ్యాఖ్యానాలు అందాయని వాటికి సమాధానాలను పంపించామని అంటున్నారు. అవి వ్యాఖ్యానాలు కావు, వివరణలు కోరారంతే. అవి పంపించారు. 'సి' ప్రశ్నకు జవాబు చెబుతూ 'The modified Project Report is under preparation considering the comments of the Central Water Commission received up to 12/96 by adopting the current S.S.R. 1996-97.' అని అన్నారు. కాని అది ఈనాటికి కూడా పంపించలేదు. అసలు ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్రం నుంచి మన మీద కంప్లయింటు ఏమిటంటే, కాంగ్రెసు అధికారంలో వున్నప్పుడు వారు రిపోర్టు ఏదీ పంపించలేదు. ప్రాజెక్టు వస్తుందని రెండు మూడు సార్లు శంకుస్థాపన చేశారు. మనం - అంటే మా మిత్రపక్షమైన తెలుగుదేశం అధికారంలోకి వచ్చేక కూడా యింతవరకూ ఫైనల్‌గా రిపోర్టు పంపించకపోవడం వల్ల, జాప్యం చేయడం ద్వారా యిబ్బందులు ఎదుర్కొంటున్నాము. ఇది వాస్తవము కాదా? ఒక వివరణాత్మకమైన రిపోర్టు టైంబౌండు ప్రోగ్రాం ప్రకారం పంపలేదు.

దీని మీద ఎప్పుడు చర్యలు తీసుకోబోతున్నారు?

10.10 ఉ. శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, ఇప్పటివరకు 71 కామెంట్స్‌కు ఆన్సర్ చేశాము. పోయిన డిసెంబరులో వచ్చిన మూడు కామెంట్స్‌కు ఇంకా కొంత సమయం కావాలని ఆ ఏజెన్సీని అడిగాము. మాకు నివేదిక అందిన తరువాత రాబోయే సెప్టెంబరు అక్టోబరులో కేంద్ర జల సంఘానికి మోడిఫైడ్ రిపోర్టు పంపడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## ఉప్పాడ గ్రామానికి సముద్రపు కోత

29—

***1331- సర్వశ్రీ టి.ఎస్.ఎల్. నాయకర్, సతీష్ పవార్ (నిజామాబాద్),** వి. నాగేశ్వరరావు (పిఠాపురం), పి. సుబ్బారావు, (ప్రత్తిపాడు), బి. భాస్కర రామారావు (పెద్దాపురం), చిక్కాల రామచంద్రారావు (తాళ్ళరేవు):- పెద్దతరహా, మధ్యతరహా, నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్‌లో సముద్రపు కోతకు, తుఫానుకు గురౌవుచున్న కోస్తా గ్రామాలెన్ని;

(ఆ) తూర్పు గోదావరి జిల్లా, ఉప్పాడ కొత్తపల్లి మండలం, ఉప్పాడ గ్రామం సముద్రపు కోతకు గురౌచున్న విషయం వాస్తవమేనా;

(ఇ) ప్రతి సంవత్సరం కొన్ని గ్రామాలు సముద్రంలో మునిగిపోవుచున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయినచో, ఆ గ్రామాన్ని సముద్రపు కోతనుండి, తుఫానుల నుండి రక్షించుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- (అ) ఏడు కోస్తా గ్రామాలు సముద్రపు నీటి కోతకు గురవుతున్నాయి. తూర్పు గోదావరి జిల్లాలో ఆరు గ్రామాలు, కృష్ణాజిల్లాలో ఒక గ్రామం నీటి కోతకు గురవుతున్నాయి.

(ఆ) అవునండి.

(ఇ) లేదండి.

(ఈ) సముద్రపు నీటి కోతకు గురవుతున్న గ్రామాలలో సంరక్షణ పనులను చేపట్టడంకోసం, ప్రాజెక్టు నివేదికలు తయారవుతున్నాయి.

శ్రీ టి. ఎస్. ఎల్. నాయకర్:- అధ్యక్షా తూర్పు గోదావరి జిల్లాలో అనేక తుఫానులు వస్తున్నాయి. 22.11.95న, 31.7.96 న, 6.11.96 నే కాకుండా మళ్ళీ డిసెంబరు నెల 1996లో కూడా తుఫాను వచ్చింది. నేను ఇప్పుడు మంత్రిగారిని రెండు ప్రశ్నలు అడుగుతాను. ఉప్పాడ గ్రామంలో ఈ మూడు తుఫానులకు 150 ఇండ్లు సముద్రగర్భంలో కలిసిపోయాయి. అంతే కాకుండా

జడ్.పి. గెస్ట్‌హౌస్ కూడా కొలాప్స్ అయింది. ఆర్. అండ్ బి. రోడ్డు కూడా కొలాప్స్ అయిన మాట వాస్తవమేనా? ఆ గ్రామానికి కాంక్రీట్‌గోడ నిర్మాణం చేసే విషయం ప్రభుత్వదృష్టికి వచ్చిన మాట వాస్తవమేనా? నివేదిక తయారు చేస్తామని అన్నారు. అది గవర్నమెంట్‌కు పంపారా? కాంక్రీటుగోడకు రెండు కోట్లు, రోడ్డుకు 1 కోటి రూపాయలు మొత్తం 3 కోట్లకు గవర్నమెంట్‌కు ప్రతిపాదన పంపితే అది పెండింగులో వున్న మాట వాస్తవమేనా? సుమారు 18 వేల జనాభా కలిగిన ఆ గ్రామాన్ని ప్రొటెక్ట్ చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకొంటారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, నాయకర్‌గారు చెప్పిన విషయాలు వాస్తవలే. దీనికి సంబంధించి ఒక నివేదిక తయారుచేశాము. తయారు చేసినా, కాకినాడ పోర్టు వద్ద ఉన్న ఇసుకను ఆ గ్రామం వద్ద ఉంచితే తగు చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని బోర్డు సూచించింది. ఆ ఇసుక తీసుకొని వెళ్ళి ఉప్పాడ గ్రామసమీపంలో ఉంచాలనీ, సముద్రం రిఫ్ట్ అక్కడిదాకా వచ్చి ఇసుక అక్కడ ఆగిపోవడం వలన ఆ తరువాత ఉన్న గ్రామం కోతకు గురవు తోందని కమిటీ నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక కేంద్రప్రభుత్వానికి పంపేందుకు ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను.

## నగరాలలో మొక్కలు నాటే కార్యక్రమము

30—

*3535- శ్రీ ఎం. కోదండరెడ్డి :- పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు, విశాఖపట్టణం, విజయవాడ నగరాలలో మొక్కలు నాటు కార్యక్రమమేదైనా చేపట్టినారా;

(ఆ) అయినచో, ఆ కార్యక్రమాన్ని ఏ శాఖ పర్యవేక్షించుచున్నది;

(ఇ) ఆ కార్యక్రమానికి విదేశీ నిధులేమైనా అందుతున్నాయా?

శ్రీ సత్యనారాయణ మూర్తి:- (అ) అవునండి.

(ఆ) సంబంధిత కార్పోరేషనులోని ఉద్యానవన విభాగం హైదారబాదులోని హైదరాబాదు పట్టణాభివృద్ధి సంస్థ యందలి ఉద్యానవన విభాగం ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నాయి.

(ఇ) మొత్తం రూ. 996 లక్షల వ్యయంతో, నెదర్‌ల్యాండ్స్ సహకారంతో ఇండ్-డచ్ హైదారాబాదు గ్రీన్‌బెల్ట్ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. ఈ మొత్తంలో నెథర్‌ల్యాండ్స్ నుండి అందిన గ్రాంటు రూ. 751 లక్షలు విజయవాడ, విశాఖపట్నం నగరాలకు సంబంధించి విదేశీ నిధులు ఏవీ అందలేదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో

నెదర్‌లాండ్స్ గవర్నమెంట్ 7 కోట్ల 51 లక్షలు ఇస్తారని అన్నారు. 10 కోట్ల రూపాయలు కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నేను హుడా ఛైర్మన్‌గా వున్నప్పుడు వచ్చిన నిధులే. ఇది 5 సంవత్సరాల కార్యక్రమం. ఈ సంవత్సరం కార్యక్రమంలో నెదర్లాండ్స్ ప్రభుత్వం 7 కోట్ల 51 లక్షలు ఇచ్చిందా? మన రాష్ట్ర ప్రభుత్వం తన వాటాధనం ఇచ్చిందా? ఈ మొత్తం డబ్బులో ఎంత ఖర్చుపెట్టారు? మూడవది. ఈ చెట్లు నాటే కార్యక్రమం ఏ ఏ డిపార్ట్‌మెంట్స్ నిర్వహిస్తున్నారు? మునిసిపల్ కార్పొరేషన్, హుడా కాకుండా ఇంకా ఏ ఇతర డిపార్ట్‌మెంట్స్ ఈ కార్యక్రమం చేస్తున్నారు? నాల్గవది తమ తమ కాలనీలలో చెట్లు నాటుకొనేందుకు ఎవరయినా స్వచ్ఛందంగా ముందుకువస్తే చెట్టుకు ఎంత వసూలు చేస్తున్నారు, ట్రీగార్డుకు ఎంత వసూలు చేస్తున్నారు? ఈ రకంగా ఈ సంవత్సరంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చినవారికి ఎన్ని చెట్లు ఇచ్చారు? ట్రీగార్డులు ఎన్ని ఇచ్చారు? మునిసిపల్ కార్పొరేషన్ గానీ, హుడా గానీ, కుడా, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కానీ హైదారాబాద్ చుట్టుప్రక్కల ప్రాంతాలలో అంటే అర్బన్ అథారిటీ ఏరియాలో ఈ కార్యక్రమం ఎంతవరకు కొనసాగుతోంది అనే ప్రశ్నలకు మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

**శ్రీ బి. సత్యనారాయణ మూర్తి :-** అధ్యక్షా, ఇందులో హుడా, హైదరాబాద్ మెట్రో వాటర్‌వర్క్స్ అండ్ సివరేజ్ బోర్డు, హైదారబాద్ మునిసిపల్ కార్పొరేషన్, కుడా, అటవీశాఖ, ఇతర వాలంటరీ ఆర్గనైజేషన్స్ మొత్తం ఈ ఆరింటికీ నెదర్లాండ్స్ ప్రాజెక్ట్ వర్క్ డిస్ట్రిబ్యూట్ చేశాము. ఇంతవరకు 4 కోట్ల 72 లక్షలు ఖర్చు అయింది. నెదర్లాండ్ నుండి ఇంతవరకు 2 కోట్ల 30 లక్షల 86 వేలు వచ్చింది. మిగిలింది రాష్ట్రప్రభుత్వం భరిస్తోంది. చెట్లు కూడా 80 నుండి 90 శాతం వరకు బ్రతికాయి. కార్పొరేషన్ ద్వారానే ఈ మొక్కల పంపిణీ జరుగుతూ, మొత్తం పైన తెలిపినట్లుగా 6 సంస్థల ద్వారా ఈ కార్యక్రమం చేపడుతున్నాము.

**శ్రీ ఎం. కోదండరెడ్డి:-** కొత్తగా లే అవుట్ అయిన కాలనీలో అడుగుతున్నారు. అప్పట్లో రూ. 25 లకు చెట్టు ట్రీగార్డు ఇచ్చేవారు. ఇప్పుడు చాలా పెంచి ఇస్తున్నట్లు కంప్లయింట్స్ వస్తున్నాయి. ప్రస్తుతం ఏ ధరకు ఇస్తున్నారు.?

**శ్రీ బి. సత్యనారాయణ మూర్తి:-** ట్రీగార్డు రూ. 50 లకు చెట్టు ఫ్రీగా ఇస్తున్నాము. ఇందులో నెదర్లాండ్స్ 75 శాతం, హుడా 25 శాతం భరిస్తోంది.

## జీరో అవర్

**శ్రీ ఎం. కోదండరెడ్డి:-** అధ్యక్షా, హైదరాబాద్ సిటీలో, జంట నగరాలకు సంబంధించి చాలా బాధాకరమయిన విషయం తమదృష్టికి తెస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. ఎక్కడ అవసరం వస్తే అక్కడకు వెళుతున్నారు. మేము కూడా పత్రికలలో చూచి సంతోషపడుతున్నాము.

ప్రజల బాధలు నివారణ అవుతాయని అనుకొన్నాము. ఎందుకో ఈ ప్రభుత్వం ఎవరికీ చెప్పా పెట్టకుండా ఎన్నడూ లేనివిధంగా ఒక నిర్ణయం తీసుకొంది. హైదరాబాద్ సిటీలో కిరోసిన్ కోటా తగ్గించారు. ఈ ప్రభుత్వం చాలా సందర్భాలలో పేదవారి గురించే ఉందని చెప్పడం జరిగింది. కిరోసిన్ కోటా తగ్గించడం వలన ఫుట్‌పాత్‌ల మీద జీవనభృతి చేసుకొనేవారు, అంటే ఏమన్నా తినుబండారాలు తయారు చేసుకొని అమ్ముకొనే వారు, స్లమ్ ఏరియాలో ఉన్న పేదలు కొందరు ఈ రోజు వరకు కిరోసిన్ దీపాలే పెట్టుకొంటున్నారు. వివిధ వృత్తుల వారు కూడా కిరోసిన్ ఎక్కువగా వాడుతుంటారు. మరి ఈ విషయం చాలా ఆందోళనకరంగా ఉంది. జిల్లా ప్రణాళికా సంఘం సమావేశాలలో కూడా ఇక్కడ వున్న చాలామంది శాసనసభ్యులు వుంటున్నారు. హైదరాబాద్ జిల్లాకు సంబంధించిన మంత్రిగారు కూడా ఇక్కడే వున్నారు. శ్రీ కోడెల శివప్రసాద
10.20 ఉ. రావు గారు వినాలి, మేము చెప్పే ఇష్యూ గురించి ఒకసారి వినండి.

పేదవారు, స్త్రీలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఎందుకు? ముఖ్యమంత్రి గారికి ఈ విషయం తెలియదా? జిల్లా ప్రణాళికా సంఘం మీటింగులో మేము యునానిమస్‌గా ఒక రిజల్యూషన్ పాస్ చేశాము. ఈ ప్రభుత్వము తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే విరమించుకొని కిరసనాయిలు కోటా యధావిధిగా ఇవ్వాలని ఇక్కడ ఉన్న జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగారికి రిజల్యూషన్ ఇచ్చాము. కాని ఈ రోజు వరకూ ప్రభుత్వ పక్షంగా ఏ నిర్ణయమూ తీసుకోలేదు. సివిల్ సప్లయిస్ మినిస్టర్‌గారు ఇక్కడే ఉన్నారు. వారు వెంటనే చెప్పాలి. జంట నగరాలను ప్రతి విషయంలోనూ మీరు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇది ఏ మాత్రమూ తగని పని కాబట్టి మంత్రిగారు ఏ ఆదేశాలు ఇస్తారో ఇచ్చి, యధావిధిగా కిరసనాయిలు హైదరాబాదు సిటిలో అందరికీ అందేలా చూడాలని కోరుతున్నాను.

శ్రీ జి. హనుమంతరావు :-కోదండరెడ్డిగారు చెప్పినట్లు కిరసనాయులు ఈ రోజు నుంచి ఓల్డ్ సిటీలో 23 లీటర్ల చొప్పున డిస్ట్రిబ్యూట్ చేయడానికి సి.ఎం.గారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ ఫైలు సర్క్యులేట్ చేయడం జరిగింది. ఆ ప్రకారంగా డిస్ట్రిబ్యూట్ చేస్తాము.

(అంతరాయము)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- సర్, వారు 10 లీటర్లు కూడా ఇవ్వడంలేదు. ఇంతకు ముందు ఎన్ని లీటర్లు ఇచ్చేవారు. ఇప్పుడు ఎన్ని లీటర్లు ఇస్తున్నారు. ఇకపైన ఎన్ని లీటర్లు ఇవ్వబోతున్నారు అనే వివరాలు చెప్పాలి.

శ్రీ జి. హనుమంతరావు :- ఇంతకు ముందు 20 లీటర్ల చొప్పున వైట్‌కార్డ్ హోల్డర్స్‌కు ఇవ్వడం జరిగింది. సింగిల్ సిలిండర్ ఉన్న పింక్ కార్డ్ హోల్డర్స్‌కు 10 లీటర్లు, డబుల్ సిలిండర్ ఉన్న పింక్‌కార్డ్ హోల్డర్స్‌కు 5 లీటర్ల చొప్పున

ఇవ్వడం జరిగింది. ఇప్పుడు వైట్ కార్డ్ హోల్డర్స్‌కు 23 లీటర్ల చొప్పున ఇవ్వడానికి సి.ఎం.గారు డెసిషన్ తీసుకున్నారు.

(తీవ్ర అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- మిర్చిబజ్జీలు వేసుకునే వారికి, ఫుట్ పాత్‌లపై తిను బండారాల వ్యాపారం చేసుకునే వారికి ఇంతకు ముందు మీరు కిరసనాయిల్ ఇచ్చేవారు. మరి ఇప్పుడు వారి గతి ఏమిటి?

శ్రీ జి. హనుమంతరావు :- అలా ఇవ్వడానికి వీలు లేదని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డైరెక్షన్ ఇచ్చింది.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

కిరసనాయిల్ డిస్ట్రిబ్యూషన్ మీద ట్విన్ సిటీస్‌లో ఉండే ఎం.ఎల్.ఎ.లతో ఒక వారం రోజులలో మీటింగ్ కండక్ట్ చేయడం జరుగుతుంది, అప్పుడు మీ సలహాలను కోరడం జరుగుతుంది.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :- అధ్యక్షా, రాజధానిలో గల మలక్ పేటలో సలీం నగర్ హౌసింగ్ కన్‌స్ట్రక్షన్ కోపరేటివ్ సొసైటీని గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందులో దళిత వర్గాలకు చెందినవారు, మైనారిటీలు, పేదవారు - మొత్తం 66 ఫ్యామిలీల వారున్నారు. వారికి ఇళ్ళు లేవు. 1988లో వీరికి హౌజ్ సైట్స్ సర్టిఫికేట్స్ ఇచ్చారు. కాని హౌసింగ్ కన్‌స్ట్రక్షన్ కోపరేటివ్ సొసైటీ వీరికి వ్యతిరేకంగా హైకోర్టుకు పోవడం జరిగింది. హైకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత వారు దానిమీద సుప్రీం కోర్టుకు వెళితే రిట్ పిటిషన్ డిస్మిస్ చేస్తూ మీరు హైకోర్టుకు వెళ్ళండని సుప్రీం కోర్టు రీ-డైరెక్ట్ చేస్తూ, వీరికి తిరిగి పునరావసం కల్పించేందుకు అప్లయి చెయ్యాలని చెప్పింది. ఆ ప్రకారం వారు హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారు. అది విచారణలో ఉన్నది. ఈ రోజు తీర్పు రాబోతున్నది. ఆ కన్‌స్ట్రక్షన్ సొసైటీ హౌజ్ సైట్ సర్టిఫికెట్స్ ఉన్నవారి గుడిసెలను తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నారు. రెవిన్యూ మంత్రిగారు వారిని కాపాడవలసిన బాధ్యత ఉన్నది.

ఒకవేళ ఆ స్థలం పార్కుకు ఇచ్చినట్లయితే వారికి వేరే స్థలం ఉచితంగా ఇప్పించి, పునరావాసం కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది. నిన్ననే వారు స్త్రీలు, పురుషులు, పిల్లలు అందరూ సి.ఎం.గారి దగ్గరకు వెళ్లి కోరడం జరిగింది. సిం.ఎం.గారు వారికి వేరే స్థలం ఇచ్చేవరకూ అక్కడవారి గుడిసెలను తొలగించడం జరగదని వాగ్దానం చేశారు. కాబట్టి నేను రెవిన్యూ మంత్రిగారికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసేదేమంటే అక్కడ ఉండేవారందరూ దళితులు, పేదవారు, బలహీనవర్గాల వారూ కాబట్టి వారికి వేరే మంచి స్థలం చూపించండి, ఆ విధంగా పునరావాసం కల్పించేవరకూ వారిని అక్కడ నుంచి కదలించవద్దని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు విన్నవించిన విజ్ఞప్తిని తప్పనిసరిగా పరిశీలించడం జరుతుంది. సుప్రీం కోర్టు హైకోర్టుకు రీ-డైరక్ట్ చేసిందని అంటున్నారు. మరి హైకోర్టు జడ్జిమెంట్ ఏ విధంగా ఇస్తుందో చూసి, దానికి సంబంధించిన వివరాలన్నీ తెప్పించుకుని, పేదవారికి అన్యాయం జరగకుండా చర్య తీసుకుంటాం.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సభలో ఉంటారనే ఉద్దేశ్యంతో మాట్లాడాలని అనుకున్నాను. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినది కాదు. మా రాయలసీమ ప్రజల, ప్రత్యేకించి కర్నూలు జిల్లా ప్రజల యొక్క ఆందోళనపై కేంద్ర ప్రభుత్వంమీద ఒత్తిడి తెచ్చే సమస్య.

రైల్వే బ్రాడ్ గేజ్ కన్ వర్షన్‌కు సంబంధించి యూనిగేజ్ సిస్టం వచ్చిన తరువాత మా జిల్లాలో 2 ముఖ్యమైన రైల్వే లైన్లున్నాయి. బంగాళాఖాతం అరేబియా సముద్రంతో కలిపే మచిలీపట్నం - మార్మాగోవా మార్గం, కర్నూలు జిల్లాలో నంద్యాల-గుంతకల్ మార్గం. సికింద్రాబాదు - గుంతకల్ లైన్ మీటర్ గేజ్‌లో ఉంది. ఈ 2 రైల్వే లైన్లు యూనిగేజ్ ప్రకటించినపుడు 3 సంవత్సరాలలోపల పూర్తి చేస్తామని ఆరోజు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసి 5 సం.లు అయింది. కేవలం సికింద్రాబాదు నుంచి మహబూబ్ నగర్ వరకూ మాత్రమే ఆనాడు మంత్రి మల్లిఖార్జున్‌గారు చొరవ తీసుకోబట్టి బ్రాడ్ గేజ్‌గా కన్ వర్షన్ అయింది. మహబూబ్ నగర్ నుంచి ద్రోణాచలం వరకూ గల 184 కి.మీ. బ్రాడ్ గేజ్ చేయడానికి ఇంతవరకూ రైల్వే బోర్డు శ్రద్ధ తీసుకోలేదు. ఈ రూ. 117.00 కోట్లతో పనులు పూర్తి చేయాలని చెప్పారు. రైల్వే బోర్డు వారు నామకహా బడ్జెట్‌లో ఫండ్స్ అలొకేట్ చేశారు. 3 సం.ల నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి అన్యాయం జరుగుతోంది. ఈ బ్రాడ్ గేజ్ కన్ వర్షన్ ఫండ్స్ అన్నీ కర్నాటకకు డైవర్ట్ అవుతున్నాయి. వారికి ఒక్క ఇంచి కూడా మీటర్ గేజ్ లేకుండా బ్రాడ్ గేజ్ అయిపోతోంది.

మన రాష్ట్రంలోనేమో ముఖ్యమైన రైల్వేలైన్లు మీటర్ గేజ్‌గా ఉండి పోతున్నాయి. ఆనాడు 3 సం. లో చేస్తామని అన్నారు. గద్వాల్ నుంచి ద్రోణాచలం వరకూ ఎలాంటి పనులూ చేపట్టడం లేదు. రైల్వేవారు ఈ సంవత్సరం పూర్తి చేస్తామని అంటున్నారు. 16 శాతం మాత్రమే పనులు అయ్యాయి. మిగతా 24 శాతం పనులూ పూర్తి చేయవలసి ఉంది.

10.30 ఉ. ముఖ్యమంత్రి గారు ఈ మధ్య రైల్వేశాఖామాత్యులను కలిసారు. ఆ సందర్భంలో ముఖ్యమంత్రిగారు కర్నూలుకు వస్తే అన్ని పార్టీలు వారికి ఈ విషయంలో రిప్రజెంటేషన్స్ ఇచ్చాయి. అయితే మేము ఇచ్చిన రిప్రజెంటేషన్స్ గురించి ఒక్క మాట కూడా పేపర్లలో రాలేదు. మిగతా రైలు మార్గాలకు సంబంధించి, ముఖ్యమంత్రిగారు మాట్లాడినది పేపర్లలో వచ్చింది. మా బాధ ఎవరికి చెప్పాలి. ఇప్పుడు ఇక్కడ నిలబడిన సభ్యులందరిని ముఖ్యమంత్రిగారికి

చెప్పమనండి. ప్రత్యేకించి కృష్ణా, తుంగభద్ర నదుల మీద ఇంతకుముందు బ్రిడ్జిలు డిజైన్ చేశారు. ఇప్పుడు మార్చారు. రీడిజైన్ చేసిన ఫైల్స్ ఢిల్లీకి పంపి ఒక్క సంవత్సరం అయ్యింది. ఇంతవరకూ పెండింగ్‌లోనే ఉన్నాయి. ముఖ్యమంత్రి గారు టేకప్ చేస్తేతప్ప రాయలసీమ ప్రాంతంలో ఈ రైల్వే కన్వర్షన్ సాధ్యం కాదు. నిధులు ఉద్దేశ్యపూర్వకంగా కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్నారు. నంధ్యాల-గుంతకల్ లైన్ కాని, గద్వాల్ - ద్రోణాచలం లైన్ కాని పట్టించుకోవడం లేదు. ఆ రోజు పెండేగల్ - గుత్తి మధ్య రైల్వే లింక్ వేస్తామన్నారు. దాని గురించి పట్టించుకోలేదు. ఇవన్నీ రావడం లేదు. 18వ తేది మన రాష్ట్రానికి సంబంధించిన రైల్వే సమీక్ష సమావేశం ఉంది. అందులో మన రాష్ట్రానికి సంబంధించిన మంత్రి ఎవరు హాజరవుతారో కాని మా ఆవేదనను అర్థం చేసుకొని సమీక్షా సమావేశంలో మా సమస్యని ప్రస్తావించమని కోరుతున్నాను. ఈ సంవత్సరంలో రైల్వే లైన్స్ పూర్తి చేయమనండి. రేపు మా జిల్లాలో రైల్ రోకో ఆందోళన జరగబోతోంది. కాబట్టి మా ఆవేదనను కేంద్రానికి రిప్రజెంట్ చేయమని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతాను. ఇది రైల్వేకి సంబంధించిన అంశం. రైల్వే మినిస్టర్‌తో మాట్లాడే విధంగా ఇక్కడ నుండి లెటర్ పెట్టేటట్లు చూస్తాను....

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:- రాష్ట్ర ఫండ్స్ అన్నీ పోతున్నాయి. ఇది రాష్ట్రానికి సంబంధించిన సమస్య. రాష్ట్ర పురోగతికి సంబంధించిన సమస్య.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతాను. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడే విధంగా తప్పకుండా చర్య తీసుకుంటాను.

.,తి శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- రాష్ట్రంలో షెడ్యూల్డు కులాలలకు సంబంధించిన సమస్య ఇది. 59 సబ్ క్యాస్ట్‌లకు సంబంధించిన రిజర్వేషన్ విషయం. దీనికి సంబంధించి ఒక కమీషన్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కులాలలో ఏ.బి.సి.డి. వర్గీకరించాలని ఉద్యమం రావడం జరిగింది. మాదిగ హక్కుల దండోరా ఉద్యమంతోబాటు ఎన్నో సందర్భాలలో రాష్ట్ర శాసన సభలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. షెడ్యూల్డు కులాల్లో పరస్పర అవగాహన కోసం వైరుధ్యం రాకుండా ఉండడం కోసం సంఘీభావన కమిటీ మాదిగ, మాల.తదితర ఇతర వర్గాలు కలిసికట్టుగా ఉండాలనే ఆలోచనలతో ఏర్పడింది. కాని ప్రభుత్వ చర్యల వల్ల ఈ వర్గీకరణ చేయడంలో కమీషన్ జాప్యం చేయడం వల్ల ఈ వైరుధ్యం ఎక్కువ అవుతోంది. ఈనాడు ఒక వర్గానికి అన్యాయం జరుగుతోందనే భావన రాష్ట్ర వ్యాప్తంగా అర్థమవుతోంది. రిజర్వేషన్‌కి సంబంధించి కేవలం జనాభా ప్రాతిపదికగా తీసుకోవాలి. 1991 జనాభా ప్రకారంగా చూసినట్లయితే మాదిగ 47.75 శాతం, మాల 40.48 శాతం ఉన్నట్లు స్పష్టమయిన లెక్కలు ఉన్నాయి. గతంలో సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వెనుకబడిన

తరగతులకు సంబంధించి ఏ.బి.సి.డి. అని వర్గీకరణ చేయడం జరిగింది. అప్పటి నుండి ఇప్పటివరకూ ఆ వర్గాలకు చెందినవారు ఉద్యోగ, ఇతర సాంఘిక, సంక్షేమ కార్యక్రమాల్లో లబ్ధి పొందుతున్నారు. 1991 జనాభా ప్రాతిపదికగా తీసుకొని వెంటనే ఏ.బి.సి.డి. లుగా షెడ్యూల్డు కులాల వర్గీకరణ చేయడంలో ఎలాంటి జాప్యం అవసరం లేదు. ప్రభుత్వం దగ్గర లెక్కలు ఉన్నాయి. ప్రభుత్వం సూచన ప్రాయంగా అంగీకరిస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. ఒక ప్రభుత్వ ఉత్తర్వుతో ఈ వర్గీకరణ చేయవచ్చు. కమీషన్‌ని నియమించిన వెంటనే ఆశించిన విధంగా వర్గీకరణ జరుగుతుందని భావించాము కాని ఇంతవరకూ జాప్యం జరుగుతూనే ఉంది. అంబేద్కర్ ఆశించిన ఆశయాలకు భిన్నంగా జరుగుతోంది. శాస్త్రీయ దృక్పథంతో వెంటనే వర్గీకరణ చేయాలంటే జనాభా ప్రాతిపదిక అన్నిటికన్నా ప్రధానమయినది. గతంలో మనం పంచాయతీరాజ్ ఎన్నికలు జరిపినప్పుడు బి.సి.ల పాపులేషన్ ఎంత ఉందనే అంశానికివస్తే, ఒక రౌండాఫ్ ఫిగర్ తీసుకొని ఉత్తర్వు జారీ చేయడం జరిగింది. దానికి అప్పుడు కమీషన్‌ని నియమించలేదు. ప్రభుత్వమే జనాభాలో బి.సి. శాతాన్ని తీసుకొని ఉత్తర్వు జారీ చేసింది. ఈనాడు వర్గీకరణ చేయకుండా ప్రభుత్వం కమీషన్‌ని వేసి జాప్యం చేస్తోంది. లక్షలాది మంది దళిత సోదరుల హక్కులను కాలరాయడం కోసం ఈ ప్రయత్నం జరుగుతోంది. కావాలనే జాప్యం జరుగుతోంది. వెంటనే ప్రభుత్వం వర్గీకరణ చేస్తూ ఒక ఉత్తర్వు జారీ చేయాలని కోరుతున్నాను. ఈ వర్గీకరణ చేస్తామని ప్రభుత్వం శాసనసభలో హామీ ఇవ్వాలని తమ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

**Sri P. Ashok Gajapathi Raju** :- Deputy Speaker Sir, there was an apprehension that there was injustice going on this issue. That is why the Government has appointed a Commission. Whatever the Hon'ble Member feels he can certainly bring it before the Commission. The Commission is expected to consider the views expressed before it. The Hon'ble Member is free to express his views before the Commission and the Government will take its decision when the Commission submits its report.

*శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు* :- మంత్రిగారు నేను చెప్పేనది అర్థం చేసు కోలేదు. ఏ.బి.సి.డి. గా వర్గీకరించడానికి ప్రభుత్వం సూత్రప్రాయంగా ఒప్పుకుం టోందా? కమీషన్ వేసి ఈనాడు కావాలనే జాప్యం చేస్తున్నారని తమద్వారా మనవి చేస్తున్నాను. కమీషన్ టర్మ్స్ ఆఫ్ రెఫరెన్సులో... Whether this Government is committed to divide this ?

*శ్రీ పి. అశోక గజపతిరాజు* :- ప్రభుత్వం కమీషన్‌ని జాప్యం చేయమని ఏ రోజూ అనలేదు. This is a complete misrepresentation of fact. The fact remains that the Commission has been put into operation. The Commission has to decide it and the Government should not interfere

with the working of the Commission, other wise, there is no need for the constitution of the Commission.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- కమీషన్‌ని నేను ఏమీ అనడం లేదు.

**Sri P. Ashok Gajapathi Raju:-** Whatever the Hon'ble Member feels he is free to raise it before the Commission. Sir, now the matter is subjudice and the Government cannot comment on it.

శ్రీ సి.హెచ్ విద్యాసాగరరావు :- నేను మిస్‌రిప్రజెంటేషన్ చేయడం లేదు. కమీషన్ చేసిన తరువాత కమీషన్ మీద ఒత్తిడి తీసుకువచ్చి వర్గీకరణ చేయమని అనడం లేదు. మిస్‌రిప్రజెంటేషన్ చేయడం లేదు. జాప్యం జరిగింది కాబట్టి అంటున్నాను. ప్రభుత్వం తరపున కమీషన్ రిపోర్ట్ ఇచ్చినంతమాత్రాన ప్రభుత్వం ఇన్‌టోటోగా దాన్ని యాక్సెప్ట్ చేయాలని లేదు. కమీషన్ దాని పని అది చేస్తూ పోతుంది. రాష్ట్రంలో ఎన్నికలు జరిగినప్పుడు బేసింగ్ అన్ ది పాప్యులేషన్ బి.సి. రిజర్వేషన్ చేశారు. సుప్రీంకోర్ట్, ఏ కోర్టులో ఛాలెంజ్ చేయబడలేదు. అదే విధంగా ఈ 59 కులాలకు సంబంధించి ఏ,బి,సి,డి వర్గీకరణ చేస్తామని ప్రభుత్వం చెబితే అడ్డు లేదు.

ఏ,బి,సి,డి గా వర్గీకరించడానికి సిద్ధంగా ఉన్నారా లేదా? స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినా కూడా ఈ 59 కులాలకు సంబంధించి కమిట్‌మెంట్ లేదు. నేను కమీషన్ గురించి అనడం లేదు.

10.40 ఉ. **Sri P. Ashok Gajapathi Raju :-** Sir, he has again said the same thing. What he has said is repetition. All these matters have been referred to the Commission. The intention is that they should be looked into objectively. We are awaiting the Commission's report. Once the report comes out, whatever action we feel necessary ought to be taken. Through you, I appeal to the Hon'ble Member that if he has anything to raise in this regard he may raise it before the Commission so that the Commission will take it into cognizance and give its report accordingly.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఈ సమస్యకు సంబంధించి మంత్రి గారు నన్ను కమీషన్ ముందుకుపోయి చెప్పమంటున్నారు. రిజర్వేషన్‌కు సంబంధించి, పాపులేషన్‌కు సంబంధించి, వర్గీకరణకు సంబంధించి కమీషన్ ముందుకుపోయి చెప్పమంటే చెప్పగలను. ఎంత లోపల చేస్తారు అనేది అడిగేందుకు కమీషన్ ముందుకు పోవడం అనేది సభా హక్కుల ఉల్లంఘన క్రిందికి వస్తుంది. అధ్యక్షా, నా హక్కులను కాలరాస్తున్నారు. కమీషన్ జాప్యం చేస్తే ప్రభుత్వం వేరే రకంగా చర్యలు తీసుకోవాలి. కమీషన్‌ను డైరెక్ట్ చేయమనండి. కమీషన్‌ను ఆదేశించలేరా, నిర్దేశించలేరా? రిపోర్టును త్వరగా యివ్వవలసిందిగా అడిగే అవకాశం ప్రభుత్వానికి మాత్రమే వుంది. ఎ,బి,సి,డి వర్గీకరణ గురించి కమీషన్ ముందు టెరమ్స్ ఆఫ్ రిఫరెన్సు వుంది. ప్రస్తుతం రాష్ట్రంలో వున్న ఆందోళనను పరిగణలోనికి తీసుకొని ప్రభుత్వం వ్యవహరించవలసి

వుంటుంది. ప్రభుత్వం ఎ, బి, సి, డి లుగా వర్గీకరించడానికి సిద్ధంగా వుందా, లేదా? గతంలో సంజీవయ్యగారి హయంలో బి.సి. కులాల వర్గీకరణ చేయడం జరిగింది. మనం ఎన్నికలను జరిపించాము. కావాలని ప్రభుత్వం జాప్యం చేస్తోంది. ఎ, బి, సి, డి వర్గీకరణ కాకుండా దాన్ని వమ్ము చేయడానికి ఇదంతా చేస్తున్నారు. నేను కమీషన్ ముందు చెప్పవలసిన అవసరం లేదు. ప్రభుత్వ పరంగా నిర్ణయం తీసుకోవలసి వుంటుంది.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- అధ్యక్షా, సభ్యులు చెప్పిందే చెబుతూ, ఒక క్రొత్త అంశాన్ని లేవనెత్తారు. హౌస్‌లో ప్రభుత్వం సభ్యుని హక్కులను కాల రాస్తోందని అన్నారు. అధ్యక్షా, తమకు తెలియంది కాదు. The Commission is at judicial level. We are not expected to influence the decision of the Commission, much less judicial matters are not expected to be raised in this August House. రూల్స్‌లోనే వుంది. గౌరవ సభ్యులకు తెలిసి లేవనెత్తు తున్నారు. అధ్యక్షా, తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేసేది ఏమంటే దయచేసి అన్ని విషయాలను ప్రభుత్వం ముందుకు తీసుకురండి. Let us help the Commission. Let us try and get something out of it.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- అధ్యక్షా, ఈ యింపార్టెంట్ సబ్జెక్ట్ విషయంలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తదలచుకున్నాను. షెడ్యూల్డ్ క్యాస్ట్స్‌కు సంబంధించి అనేక వర్గాలలో, వారికి న్యాయమైనటువంటి, రాజ్యాం గబద్ధంగా యివ్వబడిన సౌకర్యాలు అందరికీ పంపకం కావాలని ఒక వర్గం ఆందోళన చేస్తున్నది. ఇది చాలా న్యాయసమ్మతమైన ఆందోళన. ఒక్క ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం మాత్రమే కాకుండా యావత్ భారతదేశంలో రాజ్యాంగబద్ధంగా గుర్తించవలసిన అవసరం వుందనే విషయం గౌరవ మంత్రిగారికి గుర్తుచేస్తున్నాను. ఈ విషయంలో రాజ్యాంగానికి సంబంధించిన మౌలిక సవరణ అవసరం. ఆ అధికారం కేవలం ఒక రాష్ట్రానికి లేదు. అందువల్ల వెంటనే మన రాష్ట్ర శాసనసభలో షెడ్యూల్డ్ క్యాస్ట్స్‌కు సంబంధించిన ఒక ప్రత్యేకమైన దళిత వర్గానికి కూడా ఎ, బి, సి, డి ప్రాతిపదిక మీద సౌకర్యాలను సంక్రమింపజేయాలని, అది న్యాయబద్ధమని, దాన్ని ఏమాత్రం తాత్సారం చేయకూడదని కేంద్రానికి సిఫారసు చేసి, రాజ్యాంగ సవరణ కొరకు ప్రతిపాదించవలసిందిగా కోరుతున్నాను. ఏదో కమీషన్ వేసి, ఎ,బి,సి,డి వర్గీకరణ ఈ ప్రభుత్వం చేయవలసింది కాదు. ఒకరు ఎ,బి,సి,డి వర్గీకరణ చేస్తే వేరొకరు ఎక్స్, వై, జడ్ అంటూ చేస్తారు. ఇదంతా మన వల్ల కాదు. మనం దీని ప్రాముఖ్యతను తీర్మానం ద్వారా కేంద్రానికి తెలియజేయాలి. కేంద్రం పార్లమెంటులో చర్చించి, రాజ్యాంగాన్ని సవరణ చేయడానికి అధ్యక్షునికి అవకాశం యివ్వడానికి సంబంధించిన లోతైన సమస్య. కమీషన్ వేసి, డేటా సంపాదించి, ఎ.బి.సి.డి. వర్గీకరణ అంటూ తాత్సారం చేసే పద్ధతి మంచిది కాదు. త్వరగా శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక గజపతిరాజు :- అధ్యక్షా, This is the Constitutional matter.

గౌరవ సభ్యులు చెప్పింది మేము అర్థం చేసుకున్నాము. Because it is the Constitutional matter, there are implications. We have asked the Commission to look into it. The Commission is looking into it. As soon as Commission's report is available, necessary action will be taken. That is the position.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అమానుల్లాఖాన్ గారూ, మాట్లాడండి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఒక సబ్ మిషన్.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి. నో క్లారిఫికేషన్స్.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రాజేశ్వరరావుగారు అన్న దానికి సమాధానం సర్. ఒక్క సజెషన్ సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్, కూర్చోండి. అమానుల్లాఖాన్ గారూ, మాట్లాడండి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఒక సజెషన్. సభ్యులమందరం ఆందోళన చెందుతున్నాము. నేను ఎక్కువ సమయం తీసుకోను. గౌరవసభ్యులు రాజేశ్వరరావుగారు చెప్పినట్లు కమీషన్ కు సంబంధం లేదు. రాజ్యాంగ సవరణ కావాలనే ప్రధానాంశం వారు లేవనెత్తినప్పుడు, ప్రభుత్వంపరంగా కమీషన్ నియామకం ఎంతవరకు సమంజసం అనేది ఆలోచించవలసి వుంటుంది. శాసనసభలో అందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని చెప్పారు. తమద్వారా మంత్రిగారికి ఒక విషయం మనవి చేస్తున్నాను. తమ ఛాంబర్ లో ఆల్ పార్టీస్ లీడర్స్ లో సమావేశం ఏర్పాటు చేసి రాజ్యాంగపరమైన నిర్ణయం తీసుకోవడానికి ప్రయత్నం చేయండి. శాసనసభలో నాకు అడ్డుతగిలినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదు. ప్రధానంగా రాజ్యాంగబద్ధమైన సమస్య కనుక తమ ఛాంబర్ లో సమావేశం ఏర్పాటు చేయండి.

**Sri P. Ashok Gajapathi Raju:-** Is he allowed to go on record? Government is not supposed to say anything without understanding it. We have lot of complications in the matter. That's why the Commission has been appointed.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాసాగరరావుగారూ, కూర్చోండి. అమానుల్లాఖాన్ గారూ, మాట్లాడండి.

శ్రీమతి యమ్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):- అధ్యక్షా, ఒక నిముషం.

**Sri P. Ashok Gajapathi Raju:-** Once Commission is appointed at a judicial level, Government is not expected to influence its decision. This is exactly I am trying to say. Even the rules of this House that are sub

judice are not expected to be raised. They have raised it in Zero Hour. They are mis-using the Zero Hour. If they are interested in helping those people, they should go before the Commission.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, జీరో అవర్‌లో లేవనెత్తిన అంశం గురించి ఒక చిన్న సజెషన్. షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్‌కు సంబంధించి ఎ, బి, సి, డి తెగలను చేయాలని కొంతమంది ఆందోళన చేసిన సందర్భంగా, ఎ,బి,సి,డి కేటగరైజేషన్ ఏ విధంగా చేయాలి, చేయవలసిన అవసరం వుందా, లేదా, వుంటే ఏవిధంగా చేయాలనే అంశాలకు సంబంధించి ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఎపాయింట్ చేయడం జరిగింది. కమీషన్ రిపోర్టును మూడు మాసాల్లో సబ్‌మిట్ చేయవలసిందిగా గతంలో ప్రభుత్వం ఉత్తర్వులు యిచ్చింది. అదనంగా మరొక మూడు మాసాల గడువు కావాలని కమీషన్ అడగడంవల్ల మరొక మూడు మాసాలు గడువు పెంచుతూ తాజాగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అది మన పరిధిలో వుందా, లేక కేంద్ర ప్రభుత్వానికి పంపవలసిన అవసరం వుందా అనేది సభ్యులు సూచన చేశారు. అయితే దానిని మనం
10.50 ఉ. ప్రభుత్వానికి పంపించవలసిన అవసరం లేదని తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్స్‌కు లోబడి ఏవిధంగా చేయాలని వుందో అలా చేయడం జరుగుతుంది. అది కూడా కమీషను రిపోర్టు వచ్చిన తరువాత తగు విధమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- అధ్యక్షా, ఇది సెకండరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన విషయం. ఉర్దూ టీచర్స్ అప్పాయింట్‌మెంట్‌కు సంబంధించిన విషయం. There are about 4000 Urdu Teachers' posts vacant through-out the state for the last so many years. పోయినసారి అంటే గత అసెంబ్లీలో కూడా ఈ ఇష్యూను రైజ్ చేయడం జరిగింది. అప్పుడు మినిస్టరుగారు స్పందించి ఈ విషయంలో సి.ఎం. ఛాంబర్‌లో మీటింగుపెట్టి సమస్య పరిష్కారం చేస్తామని చెప్పారు. అది వారు మరిచిపోయినట్లున్నారు. 4000 పైగా ఉర్దూ టీచర్స్ పోస్టులు మొత్తం రాష్ట్రంలోనూ, 1200 పోస్టులు జంటనగరాలలోనూ వున్నాయి. అయితే వీరు ఎస్.జి.బి.టి., టీచర్ ట్రైనింగు పాసై, డిపార్టమెంట్‌లో స్క్రీనింగు టెస్ట్ పాసై వున్నారు. అయితే వీరికి పోస్టింగ్ యివ్వడంలేదు. అయితే ఎడ్యుకేషన్‌లో ఉర్దూ టీచర్స్‌లేక ఎస్.ఎస్.సి.లో జీరో శాతం ఫలితాలు వస్తున్నాయి. సరూర్‌నగర్‌లో గవర్నమెంట్ పాఠశాలల్లో 22 ఉర్దూ టీచర్స్‌పోస్టులు వుంటే ముగ్గురు మాత్రమే పని చేస్తున్నారు. మరి ఈ విషయాన్ని సెకండరీ ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారు గమనించాలి. స్పీకర్ గారి. ఛాంబర్‌లో మినిస్టరుగారితో మాట్లాడి ఈ పోస్టుల నిమిత్తం స్క్రీనింగు టెస్ట్‌లేకుండా అభ్యర్థులను తీసుకోవలసిందిగా చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఇదివరలో టీచర్ ట్రైనింగు అయి, టెస్ట్ పాసయిన వారికి ఏజ్‌బార్ అయ్యే

పరిస్థితులున్నాయి. కనుక వారం రోజులలోగా సమస్యను పరిష్కరించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

**శ్రీ కె.ఇ. ప్రభాకర్:-** అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. ఎక్కడెక్కడ ఖాళీలు వున్నాయో చూసి వాటిని భర్తీ చేసేందుకు తప్పకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

(మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానములో ఉన్నారు)

**శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:-** పోయినసారి మినిస్టరుగారు సి.ఎం. ఛాంబరులో మీటింగు పెడతామన్నారు. పెట్టలేదు. వాళ్ళకు ఏజ్ బార్ అవుతున్నది. మీటింగు ఎప్పుడు పెడతారో తెలుపండి?

**శ్రీ కె.ఇ. ప్రభాకర్:-** అధ్యక్షా, త్వరలో మీటింగు పెడతాము. మీటింగు పెట్టే తేదీని త్వరలో తెలియజేస్తాము.

**Sri Asaduddin Owaisi (Charminar):-** Speaker Sir, recently the Government of Andhra Pradesh has writen to the Education Dept. that Telugu should be made compulsory from 3rd class onwards in Urdu Medium Schools. This is against National educational policy. This is also against Three Language Formula which says that a student is entitled to study in his mother-tongue upto 5th class. No other language can be imposed on him. Secondly, the Government has made Urdu as Second Official Language whereas it has made Telugu compulsory to get a Degree. Does the Government want to finish off Urdu completely? Or does it want to continue Urdu as Second Official Language. Recently, the Education Department has written a letter to the Urdu Academy to form a consensus regarding this. I request the Government through you to take it back immediately as this is against National Educational policy and Three Languages Formula and Telugu cannot be made compulsory to get Degree, otherwise it snowballs into a major controversy.

**Mr. Speaker:-** Anything from the Government?

**శ్రీ కె.ఇ. ప్రభాకర్:-** అధ్యక్షా, సభ్యులు చెప్పిన దానిని పరిగణనలోకి తీసుకుని త్వరలో ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాము.

**Sri Asaduddin Owaisi:-** Sir, preparations are being made for the ensuing academic year. They cannot impose Telugu from 3rd Class. It is only, after 5th class it can be imposed. This is against National Educational Policy.

**శ్రీ కె.ఇ. ప్రభాకర్:-** సభ్యులు చెప్పింది తప్పకుండా పరిశీలించి సమస్య పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాము.

**శ్రీమతి ఎర్నేని సీతాదేవి (ముదినేపల్లి):-** అధ్యక్షా, ఇది విమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్‌కు సంబంధించిన అంశం. గతంలో దీపిక షోరూం అన్నది (1989లో) వుండేది. అది విమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్‌కు సంబంధించినది. అయితే

1989లో పెట్టబడిన ఈ షోరూంపై 1991-92లో కొన్ని ఎలిగేషన్స్ వచ్చాయి. అందులో 25, 30 లక్షల రూపాయల మిస్అప్రాప్రియేషన్ జరిగిందని దానిని మూసి వేయడం జరిగింది. అయితే దానిని పునః ప్రారంభించాలనుకుంటున్నట్లుగా మాకు తెలిసింది. అయితే ఈ విషయంలో మంత్రివర్యులను కోరేదేమిటంటే ఆ మెసప్రాప్రియేషన్‌పై ఎంక్వయిరీ వేయడం జరిగింది కనుక ఆ ఎంక్వయిరీ రిపోర్టును చూసి దోషులను తగు విధంగా శిక్షించారా లేదా అన్నది . తమ ద్వారా కోరుతున్నాను. వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పి. అరుణ:- గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తక్షణం సంబంధిత ఫైలును తెప్పించుకుని దోషులను శిక్షించడం జరుగుతుందనీ, తమద్వారా తెలియజేస్తున్నాను.

## 1997-98 సంవత్సరమునకు బడ్జెట్

**Sri P. Ashok Gajapathi Raju:-** Sir, I rise to present the Budget of the Government of Andhra Pradesh for the year 1997-98.

2. From the point of view of economic and financial management, the current year has been a very formidable challenge. Honourable members are aware of the fiscal adjustment measures undertaken by the Government during the year based on the feedback to the white papers, including the mature counsel of this August House. What we have done so far is, however, only the beginning of a difficult process of adjustment. We have a long way to traverse in ensuring sustainable development and an acceptable quality of life for each and every citizen of the state. I need hardly remind the honurable members that no single issue will shape our future as a state and as a people as profoundly and as extensively as our economic progress. It is to achieving such all round economic progress that our Government is dedicated. Honourable members will have several opportunities during this budget session to test our Government's dedication to this task. I only want to say that we will deeply value your suggestions and your constructive criticism.

### ECONOMIC AND FINANCIAL RESTRUCTURING

3. With the consent and cooperation of the Government, the World Bank has done a detailed study of our economic performance and financial management. The World Bank report has taken a long term view dating back to the early 80s and the broad findings are quite disturbing. The study has revealed that despite the state's rich resource base and physical and geographical advantages, the gross state domestic product has grown only by 4.6 per cent per year since the early 80s which is lower than the national average of 5.2 per cent and considerably below the aggregate average growth rate of 5.7 per cent recorded by the country's 6 fastest growing states. This growth gap has widened the disparity in the living

standards between us and the rest of the country. Social development in the state has also lagged behind the national level.

